
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
సోమవారం 02, మార్చి 2026 16 పేజీలు



# కులం కంటే గుణమే మిన్న

విలువలు కలిగిన రాజకీయాలు అవసరం

క్రమశిక్షణే అత్యున్నత పదవులకు సోపానం

అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి సభలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

ఖమ్మం మార్చి 1, ప్రభాతవార్త:

2వ పేజీలో...



# 15లోపు పట్టాలిస్తాం.. ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం

2వ పేజీలో...

'మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది.. మీకు అండగా నిలుస్తాం'

వెలుగుమట్ల నిర్వాసితులకు మంత్రి పొంగులేటి అభయం

దళారుల 'దగా'పై ఉక్కుపాదం.. బాధితులకు 'సర్కారు' దన్ను

పదేళ్లు కళ్లు మూసుకుని.. ఇప్పుడొచ్చి మొసలి కన్నీరా?

ప్రతిపక్షాలపై మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి ధ్వజం

ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం : అప్పులు చేసి నిర్మించుకున్న ఆశల గూడు కూలిపోయిందని ఆవేదన చెందకండి.. ఈ ప్రభుత్వం మీది. మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది. అర్హులైన ప్రతి పేదవాడికి ఈ నెల 15వ తేదీలోపు ఇళ్ల స్థలాల పట్టాలతో పాటు రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెలుగుమట్ల బాధితులకు భరోసానిచ్చారు. ఆదివారం ఖమ్మం ఐడిఒసి వేదికగా జరిగిన బాధితుల ముఖాముఖిలో మంత్రి వారి కష్టాలను స్వయంగా విని చలించిపోయారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కొన్నేళ్లుగా దళారుల ఉచ్చులో చిక్కి, నిరుపేదలు అనుభవిస్తున్న నరకయాతన మంత్రి ఎదుట వెలుగు చూసింది. తక్కువ ధరకే స్థలం వస్తుందని నమ్మి, రెక్కాడితే గానీ డొక్కాడని తాము రూ. 30 వేల నుంచి రూ. 8 లక్షల వరకు అప్పులు చేసి దళారులకు చెల్లించామని మంత్రి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తీరా ఇల్లు కట్టుకున్నాక అధికారులు వచ్చి కూల్చేయడంతో తామంతా దిక్కుతోచని స్థితిలో పడ్డామన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఒక్క పైసా కూడా ఎవరికీ లంచం ఇవ్వాల్సిన పనిలేదని, పేదల రక్తం తాగిన ఆ దళారుల నుంచి డబ్బును రికవరీ చేయిస్తామని బాధితులకు గట్టి హామీ ఇచ్చారు.గత 9 నెలలుగా కరెంటు, నీరు, ఇతర మౌలిక సదుపాయాలు లేక చీకట్లో మగ్గుతున్నామని బాధితులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి... కేవలం ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడమే కాకుండా, కొత్తగా నిర్మించే కాలనీల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీతో పాటు అంగన్వాడీ, పాఠశాలలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని వివరించారు.

పాతికేళ్ళుగా ఒకే ఊకదంపుడు ఉపన్యాసాలు

సర్కార్ మారినప్పుడల్లా ఇక్కడ రూ.కోట్ల గుమ్మరింపు

ఇప్పుడు మళ్లీ "మినీ ట్యాంక్‌బండ్"

ఖమ్మం కూల్చివేతల మాదిరి నియంతృత్వమంటున్న పౌరులు

కనీసం గ్రామ సభలనూ ఏర్పాటుచేయలేదు

ఆయకట్టు రైతుల అభిప్రాయాలు సేకరించలేదు

నిర్వహణకు మున్సిపాలిటీలో నిధులెక్కడివి

సిబ్బంది వేతనాలకే అవస్థలు పడుతున్నారే

అర్బన్‌పార్క్ మొహం చూస్తున్నదెవరు

# దొంతికుంట చెర్వుపై.. ఇంకెన్నాళ్లీ ప్రయోగాలు

2వ పేజీలో...



అశ్వారావుపేట/ప్రభాతవార్త

పుత్తడిబొమ్మ సినిమాలోని.,సుత్తి వీరభద్రరావు పాత్ర మనలో చాలామందికి గుర్తుండే ఉంటుంది. తనకి తాను ఓ మహా గేయరచయితననుకుంటూ., ఏవేవో విసుగెత్తించే పదాలు రాసి వాటిని కనిపించిన వారందరినీ బలవంతంగా పట్టుకుమరీ వినిపించి ఏడిపిస్తుంటారు. ఈ రసవత్తర సన్నివేశం పండించిన హాస్యం.., ఈసినిమా రిలీజయి దాదాపు నాల్గుదశాబ్దాలు దాటినా గిలిగింతలు పుట్టిస్తుంది. అందులోని ఓ ఖండికని ఇక్కడ సరదాగా చెప్పుకుందాం. హీరో నరేష్ ఓరోజున సుత్తి వీరభద్రరావుకి దొరికిపోగానే.,ఈయన తను రాసిపెట్టుకున్న "గేయాన్ని" ఇలా వినిపించి "గాయం" చేస్తాడు. "నడుస్తోంది..నడుస్తోంది..నడుస్తోంది



16వ పేజీలో...

# నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి

తెలంగాణ రాష్ట్ర డీజిపి శివధర్ రెడ్డి

సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల మూలాలపై దృష్టి, సరిహద్దు రాష్ట్రాల నుంచి ఇసుక అక్రమ రవాణా పూర్తిస్థాయిలో కట్టడి

పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పోలీస్ గృహ భవనాలను ప్రారంభించిన డిజిపి

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర డీజిపి బి. శివధర్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో పర్యటన సందర్భంగా ఆదివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు చేరుకున్న రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ముందుగా సాయిధ పోలీసుల

# సీతారాముల కళ్యాణం వీక్షించడానికి సీఎం భద్రాచలం వస్తారు

శ్రీరామనవమి ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదు

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాచలం, ప్రభాతవార్త :



16వ పేజీలో...

# 15లోపు పట్టాలిస్తాం.. ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం!

(మొదటి పేజీ తరువాయి..)

నియోజకవర్గాల వారిగా బాధితులను గుర్తించి, వారి వారి ప్రాంతాల్లోనే గౌరవప్రదమైన పునరావాసం కల్పిస్తామని స్పష్టం చేశారు.

రాజకీయ శవాల మీద చిల్లర ఏరుకోవద్దుఅనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో...

బాధితుల సానుభూతి కోసం పాకులాడుతున్న ప్రతిపక్ష నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఈ పేదలు గుర్తుకు రాలేదా అని నిలదీశారు. అధికారం పోగానే షెడ్ల కింద కూర్చుని డ్రామాలు ఆడుతున్నారని, రాజకీయాల కోసం పేదలను కవచంలా వాడుకోవడం మూర్ఖత్వమని మండిపడ్డారు. మీ పార్టీ ఏదైనా సరే.. మీరు నిజమైన పేదలైతే ఈ ప్రభుత్వం మీకు ఇల్లు ఇచ్చి తీరుతుందని, రాజకీయాలకు అతీతంగా పారదర్శకమైన సర్వే ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ప్రకటించారువెలుగుమట్ల భూదాన్ భూములలో ఉన్న ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయానికి గురైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేసినట్లు తమకు సమాచారం వచ్చిందని, బాధితులు ఎవరికైనా డబ్బులు ఇస్తే తమకు సమాచారం అందించాలని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ బాధితులలో అర్హులైన పేదలకు వారి సొంత ప్రాంతంలో ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు. వెలుగుమట్ల అంశాన్ని కొందరు రాజకీయాలకు వాడుతున్నారని, తాము ఈ అంశాన్ని కేవలం పేదల కోణంలోనే చూస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎట్టి పరిస్థితుల్లో ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్యాయం జరిగే ప్రసక్తే ఉండదన్నారు.!! వెలుగుమట్ల ప్రభుత్వ భూదాన్ భూముల ఆక్రమణలో తప్పు ఒకరు చేస్తే, శిక్ష మరొకరికి వచ్చినట్లు కొంతమంది బాధితులు తెలియక అక్కడ ఇండ్ల పట్టాలు పొందామనే భ్రమలో ఇండ్లు కట్టుకున్నారని మంత్రి అన్నారు.వెలుగుమట్ల సంఘటనలో బాధితులు ఎప్పటినుంచి ఇక్కడ ఉంటున్నారు,!! ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికారులతో క్షుణ్ణంగా విచారణ చేయించి నిరుపేదలకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్నవాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోందని, అటువంటి వారికి కాకుండా మిగిలిన అర్హులైన పేదలందరికీ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో, సంబంధిత బాధితుల సొంత ప్రాంతాల్లో ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. బాధితులు వెలుగుమట్ల ఇంటి స్థలం కోసం ఎవరికి డబ్బులు ఇచ్చారో నిర్భయంగా పోలీసు అధికారులకు చెప్పాలని, ఆ డబ్బులు కూడా బాధితులకు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.!! వెలుగుమట్ల బాధితులకు ఇచ్చే ఇండ్ల దగ్గర అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, గత పాలకులు వెలుగుమట్ల బాధితులకు పట్టాలు పంపిణీ చేయని కారణంగానే నేడు కూల్చివేతలు జరిగాయని మంత్రి అన్నారు.

ప్రతి అంశాన్ని రెచ్చగొట్టే ధోరణితో చూడవద్దని తెలిపారు. మార్చి 15 నాటికి అర్హులైన పేదలకు తప్పనిసరిగా ఇళ్లస్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి వెలుగుమట్ల సంఘట!!న బాధితులకు న్యాయం చేయడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు.

అనంతరం వెలుగుమట్ల బాధితులు దళారులకు ఎలా డబ్బులు ఇచ్చి మోసపోయామో మీడియా ప్రతినిధుల ఎదుట వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, వెలుగుమట్ల బాధితులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# కులం కంటే గుణమే మిన్న

(మొదటి పేజీ తరువాయి..)

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని అద్భుతమైన వక్త, రచయిత, కవి, ప్రజాస్వామ్యవాది, గొప్ప దేశభక్తుడు అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన వాజ్‌పేయి శతజయంతి పుస్తకావిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పదవుల కోసం పీఠాల కోసం వాజ్‌పేయి ఎప్పుడూ రాజీపడలేదని, ఓటమిని సైతం అత్యంత హుందాగా స్వీకరించిన గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతం అని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన మనసుతో దేశ సేవ చేయాలని ఆకాంక్షి ంచిన గొప్ప నాయకుడు ఆయన అని ప్రశంసించారు. వాజ్‌పేయి హయాంలోనే దేశవ్యాప్తంగా స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మాణం, గ్రామీణ రహదారుల అనుసంధానం, సమాచార ప్రసార రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రపంచ దేశాల ఆంక్షలను ఏమాత్రం లెక్కచేయకుండా రాజీలేని ధోరణితో పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజ్‌పేయి అని ఉద్ఘాటించారు. దేశంలో ఒకే విధానం ఉండాలనే శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కాశ్మీర్‌లో కల్పిస్తున్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం ఒక గొప్ప చారిత్రక ఘట్టం అని అభివర్ణించారు. వాజ్‌పేయి పాలనా దక్షత, నిస్వార్థ సేవ నేటి తరానికి ఆదర్శం కావాలని ఆకాంక్షి ంచారు.గతంలో జనసంఘ్, కమ్యూనిస్ట్, కాంగ్రెస్, స్వతంత్ర పార్టీ వంటి రాజకీయ పక్షాలకు ఒక నిర్దిష్టమైన సిద్ధాంతం ఉండేదని, నేటి రాజకీయాల్లో ఆ సిద్ధాంతాలు పూర్తిగా




లోపించాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కేవలం అవకాశవాదంతో పక్షాలు మారుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కులము కన్నా గుణము మిన్న అని స్పష్టం చేస్తూ రాజకీయాల్లో కులం, ధనం, మతం, నేరచరిత్ర ఆధారంగా కాకుండా నాయకుడి వ్యక్తిత్వం, సామర్థ్యం, యోగ్యత, ప్రవర్తన చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకులను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని సూచించారు.

ప్రస్తుత ప్రసార మాధ్యమాలు కేవలం వివాదాలకు ఇస్తున్న ప్రాధాన్యత సమాజానికి మేలు చేసే మంచి విషయాలకు ఇవ్వడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. సమాజంలో మంచిని ప్రోత్సహించే బాధ్యత పత్రికలదే అని హితవు పలికారు. విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలవని ఆయన విశ్లేషించారు.సమాచార సాంకేతికతను మానవళి అభివృద్ధి కోసం వాడుకోవాలి తప్ప వినాశనానికి కాదని స్పష్టం చేశారు. పిల్లలు దూరదర్శిని, చరవాణులు విపరీతంగా చూడటం వల్ల అనేక అనర్థాలు వస్తాయని, వాటి వాడకాన్ని కచ్చితంగా నియంత్రించాలని తల్లిదండ్రులకు సూచించారు. శారీరక శ్రమ లేకపోవడం వల్లే అనేక రుగ్మతలు దరిచేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.తన జీవితం ఒక సాధారణ రైతు కుటుంబం నుండి ప్రారంభమైందని, చిన్న వయసులో ఆటలు ఆడటానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖకు వెళ్ళడం ద్వారా తనలో క్రమశిక్షణ, దేశభక్తి మొలకెత్తాయని ఆయన తన గతాన్ని నెమరువేసుకున్నారు.

వాజ్‌పేయి, అద్వానీ లాంటి గొప్ప నాయకుల మార్గదర్శకత్వంలో పనిచేశానని తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపు రాజు రామచంద్రరావు మాట్లాడుతూ నేటి రాజకీయ వాతావరణంపై ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని అన్ని రాజకీయ పక్షాల నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం వాసి వెంకటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. వాజ్పేయి శతజయంతి ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్ రెడ్డి, లతోపాటు కార్యక్రమంలో సామాజిక సమరసత జాతీయ కళా విభాగం కన్వీనర్, రిటైర్డ్ ప్రొఫెసర్ అప్పల ప్రసాద్ జి, ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి , కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి భాస్కరరావు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దొంతికుంట చెర్వుపై ఇంకెన్నాళ్ళీ ప్రయోగాలు

(మొదటి పేజీ తరువాయి..)

జీవితం, నడుస్తోంది..నడుస్తోంది..నడుస్తోంది జీవితం" అంటూ ఒకే పదాన్ని పదేపదే పలు శృతుల్లో మార్చిమార్చి నరేష్‌ని ఓచెరువుకట్టపై కూర్చోబెట్టి మరీ సతాయిస్తుంటాడు. "ఇలా ఎంతకాలం నడుస్తుంది" అని నరేష్ చిరాకుపడగా అందుకు సుత్తి సమాధానం ఇలా ఉంటుంది. "అది జీవితం కదా అలా నడుస్తూనే ఉంటుంది" అంటాడు వీరభద్రరావు. ఈ హాస్యగుళిక యూట్యూబ్‌లో అందరికీ అందుబాటులోనే ఉంటుంది చూడవచ్చు. ఇదిగో మన దొంతికుంట చెర్వు "అభివృద్ధి,ఆధునీకరణ, లేదా సుందరీకరణ" కూడా ఇదిగో ఈ సుత్తి వీరభద్రరావు డైలాగ్ మాదిరిగానే గడచిన పాతికేళ్ళుగా "నడుస్తూ....నే" ఉంది. ఇది అనంతం.,దీనికి ముగింపు ఉండదు. భూమ్యాకాశాలు బద్దలయ్యేదాకా, సూర్యచంద్రులు అంతర్ధానమయ్యే దాకా ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఈ సాగునీటి చెర్వుని ఓ ఆటాడేసుకుంటున్నారు. "విశ్వంభర" లో జ్ఞానపీఠ్ డాక్టర్ నారాయణరెడ్డి గారు మానవజీవన పరిణామక్రమాన్ని చూపించినట్టుగా.,ఈ దొంతికుంట "అభివృద్ధి హాస్యక్రియల పరిణామ క్రమం" ఇలా ఉంది. అదేంటో పట్టణ ప్రజలంతా ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన సందర్భమిది.

### విధ్వంసం ఐల్యాండ్‌తో ప్రారంభం:

వందెకరాలకు పైగా సాగునీరందిస్తూ, అశ్వారావుపేట పట్టణ భూగర్భజలాలకు హేతువైన దొంతికుంట చెర్వుని దానిమానాన దాన్ని వదిలేస్తే బాగుండేది. ఖచ్చిత తేదీ అందుబాటులో లేదుగానీ.,బహుశా పనికిఆహార పథకం ముమ్మరంగా సాగుతున్న రోజులనుకుంటా. ఈ బియ్యం తో చెర్వు మధ్యలో "ఓ ఐల్యాండ్" నిర్మించి దీన్నొక పర్యాటక పాయింట్‌గా "అభివృద్ధి" చేయాలని నాటి స్థానిక పాలనాయంత్రాంగం మస్తిష్కాల్లో ఆలోచన మొదలైన క్షణం అది ఏ దుర్ముహూర్తమో తెలియదు గానీ.,దీన్లో వేళ్లెట్టి ఆగమాగం చేశారు. నిరాటంకంగా తనపని తాను చేసుకుపోయే దొంతికుంట చెర్వు గుండెలమీద ఐల్యాండ్ కుపంటి పెట్టేశారు. పెద్దఎత్తున మట్టిని అక్కడ పోగెట్టి దానికొక "ద్వీపమని" నామకరణం చేసి పెద్ద గుట్టని నిలబెట్టారు. భద్రాచలం అశ్వారావుపేట ప్రధాన రహదారి నుంచి ఆ ద్వీపం దాకా మార్గాన్ని వేసి.,పురపౌరులు ఇందులోకి పిల్లాపాపలతో వెళ్ళి సాయంవేళల్లో సేదతీరాలనేది ఆనాటి ఈ నిర్మాతల వాంఛ. సంకల్పం మంచిదే కావచ్చు.,కానీ దాన్ని ఆచరణలో పెట్టడానికి ఎదురయ్యే విఘ్నాలను ఊహించలేదు. ఈ ఐల్యాండ్ నిర్వహణకు గ్రామ పంచాయతీ నిధులు లేకపోవడంతో కొన్నిరోజులకే అది "పాయిఖానా" గా స్థిరపడింది. అన్నిరకాల సంఘ వ్యతిరేక కార్యకలాపాలూ ఇక్కడే. ఎందుకంటే మరుగ్గా ఉంటుంది పైగా అటుగా నరసంచారం ఉండదు. దీంతో ఇంకేముంది అన్నీ అక్కడే. ఈ ఘన కార్యం వల్ల ఆశించింది జరక్కపోగా అది విధ్వంసమై.,చెర్వు విస్తీర్ణాన్ని కుదించి పారేసి పర్యావరణ సమతుల్యత దెబ్బతినడానికి బాటలు వేసింది. ఇది దొంతికుంట చెర్వులో "అభివృద్ధి" మాటున సాగిన తొలి దుర్ఘటన.

### మిషన్‌కాకతీయ వగైరా వగైరా

ఆ తర్వాతి కాలంలో చెర్వు పునరుద్ధరణ కోసమని మిషన్‌కాకతీయ కింద కట్ట బలోపేతం, పూడిక వంటి పనులు సాగాయి. పనిలో పనిగా ఏఫండ్‌కింద పెట్టారో చెప్పట్లేదుకానీ బతుకమ్మ ఘాటొకటి. వేర్వేరు ఎస్టిమేట్లకింద వేర్వేరు తేదీల్లో మళ్ళీ ఇందులో ఏడెనిమిదేళ్ళ క్రితం పైన చెప్పిన పనుల్ని ఇరిగేషన్ వారు ఇందులో చేపట్టారు. సరే పూడిక తీత బండ్ స్ట్రెంక్‌తెన్ వంటివంటే సాగునీటి వనరుని మరింత పటిష్ఠపరచడానికి అనుకోవచ్చు. అది అవసరం కూడా. దీన్నీ అభివృద్ధే అన్నారు. నిజమే.,ఇందుకు రూ.2కోట్ల దాకా ఖర్చయింది. మరి ఎన్నోఏళ్ళు కాలేదు కదా.,తిరిగి దీనిపై ఈరోజున "మినీ ట్యాంక్ బండ్" అంటూ ప్రజల డబ్బుని వెచ్చించడం ఏమేరకు సహేతుకమో ఆలోచించాలి.

### ఏమిటీ మినీ ట్యాంక్‌బండ్

మినీ ట్యాంక్‌బండ్ పేరుతో మళ్ళీ నిధుల వరద పొంగి దొంతికుంట అతలాకుతలమవుతున్నది. సంబంధిత ఇంజనీర్లు ఇచ్చిన ఎస్టిమేట్‌ని పరిశీలిస్తే ఇప్పుడున్న ప్రధాన చెర్వు కట్టని ఆధునీకరిస్తారట. మధ్యలో సెంట్రల్ లైటింగ్ పెడతారట. అందమైన టైల్స్‌తో ముస్తాబు చేస్తారట. చెర్వు చుట్టూ రింగ్‌బండ్ కట్టి ఉదయంవేళ వాకర్లకు వీలుగా అత్యాధునిక అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ట్రాక్ ఏర్పాటు చేస్తారట. ఇకపోతే చెర్వులో పూడిక, తూటి ఇత్యాది తొలగింపులు ఉండనే ఉన్నాయి. బహుశా వీటన్నింటినీ కలిపే "మినీ ట్యాంక్ బండ్" అనే నామకరణం చేశారుకాబోలు. సంతోషం అంతా బాగానే ఉంది. చుట్టూ కట్టకట్టి బంధించేస్తే ఇక ఇది సాగునీటి చెర్వు ఎలా అవుతుంది. ఓ సిమెంట్ తొట్టి అవుతుంది. దీనికిందున్న ఆయకట్టు ఏమైపోతుంది. ఇంతకుమునుపు పలుమార్లు ప్రస్తావించినట్లుగా "ఇంటలెక్చ్యువల్ ఫోరమ్స్ తిరుపతి వర్సెస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్" కేసులో సుప్రీం చాలా స్పష్టంగా చెప్పింది. వాటర్‌బాడీస్ భౌగోళిక స్వరూపాన్ని ఏవిధమైన సాగునీటేతర అవసరాలకూ కన్వర్ట్ చేయకూడదని తీర్పుఇచ్చారు. దీన్ని దేశమంతా "బెంచ్‌మార్క్ జడ్జిమెంట్" గా భావిస్తున్న పరిస్థితుల్లో మీ మినీ ట్యాంక్‌బండ్‌కి చట్టబద్ధత ఎలా సమకూరుతుంది. ఇరిగేషన్ నిపుణులు అసలు ఈ ప్రతిపాదనని మనస్ఫూర్తిగా అంగీకరించారా అనిపిస్తుంది. నిజానికి ఇదే విభాగం అభ్యంతరం చెప్పి ఉండాల్సింది. పైగా కనీస ఆయకట్టు రైతులు, పురప్రముఖులు కొందరి తో కలిసి ఒక కమిటీ వేసి.,విధివిధానాలు చర్చించారా, సలహాలూ సూచనలూ తీసుకున్నారా, సాగుకు ఏవిధమైన హానీ జరగదని హామీ ఇచ్చారా, చెప్పండి. ఇదే మాట ఓ ఇరిగేషన్ ఇంజనీర్ వద్ద అంటే ఇప్పుడు అవన్నీ నిర్వహిస్తామంటున్నారు. అంటే చెర్వులోని నీటిని బలవంతంగా తోడిపారేశాక అభిప్రాయ సేకరణ చేస్తారా. సోకాల్డ్ కాంగ్రెస్ నాయకులారా మీకు అర్థం కావట్లేదు గానీ.,ఖమ్మం కూల్చివేతల దుష్ప్రభావం మీమీద చాలా పడింది. ప్రతీ ఒక్కరూ ఇది నియంతృత్వమంటూ నొసలు చిట్లిస్తున్నారు. ఈపరిస్థితుల్లో ఇలా మీరు రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా నీళ్ళు లిఫ్ట్‌చేసేసి వృథా చేస్తుంటే మీ మనస్తత్వాన్ని ఆ ఖమ్మం సంఘటనతోనే పోల్చిచూస్తున్నారు. ఇది మీకు చాలా ప్రమాదం.

ఈ మినీట్యాంక్‌బండ్ ప్రతిపాదనలతో ఇప్పటికి దొంతికుంట మీద పెడుతున్న ఖర్చు నాల్గోసారి. ఇలా జరిగిన ప్రతీ సంఘటనలోనూ దొంతికుంట చెర్వు తన భౌగోళిక సహజత్వాన్ని కోల్పోతున్నదన్న నిజాన్ని ఎవరూ గ్రహించకపోవడం దురదృష్టకరం.

### అర్బన్‌పార్క్‌ని చూస్తే బాధకలగడం లేదా

రాజమండ్రి రోడ్‌లో నాలుగేళ్ళ క్రితం "అర్బన్‌పార్క్" ఏర్పాటయింది. దీనికీ లక్షల ప్రజాధనం వెచ్చించారు. పట్టణ ప్రజలు సేదతీరడానికి దీన్నీ చాలా బాగా అభివృద్ధి చేశారు. మరి ఈరోజున ఇక్కడి దుస్థితి ఏమిటో పాలకులు ఆలోచించాలి. కలుపు పెరిగి ఇదొక చెత్తకుండీ మాదిరి తయారయింది. కనీసం దీనివైపు చూసే దిక్కులేదు గానీ.,మళ్ళీ రూ.కోట్లు దుబారా చేసి దొంతికుంట వెన్నులో బాకులు దింపుతారట. అశ్వారావుపేట అనేది అటు పట్టణమూ కాదు అలాఅని పల్లే కాదు. పర్యాటక కేంద్రాలకు తరలివెళ్ళే వాతావరణం రావడానికి ఇంకా చాలాటైం పడుతుంది. రూ.కోట్లు ఖర్చుచేసి సుందరీకరణ చేసినా వాటి నిర్వహణకు ఈ మున్సిపాలిటీ దగ్గర డబ్బులేవీ.,శ్రామికుల జీతాలకే దిక్కులేదు గానీ.,సుందరీకరణ చేస్తేమాత్రం దానిమీద నిర్వాహకులకు ఎన్నాళ్ళు మోజు ఉండి సొంత డబ్బు పెడతారు. అంతే ఇక దొంతికుంట అభివృద్ధి అలా నడుస్తూ...ఉంటుంది. ప్రభుత్వ మారినప్పుడల్లా నాయకులకు ఇదొక ఉపాధి.

# పండితాపురం లో వైభవంగా పూర్ణాహుతి

**రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, కృష్ణారెడ్డి పూజలు**

**ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సత్కారం**



**కామేపల్లి, మార్చి 1 (ప్రభాతవార్త):**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ఆదివారం నిర్వహించారు. శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల చివరి రోజు పూర్ణా హుతి కార్యక్రమాన్ని కొమ్మినేపల్లి సర్పంచ్ దారావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సారధ్యంలో పండుగ వాతావర ణం లో నిర్వహించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి పాల్గొని పూజలు నిర్వహిం చారు. దీంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తొలుత రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, రామ్ రెడ్డి కృష్ణారెడ్డి లకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో భక్తులు, గ్రామస్తులు సాంప్ర దాయ బద్ధంగా స్వాగతం పలికారు. శాలు వా కప్పి సత్కరించారు. ఘనంగా నిర్వహిం చిన ఈ పూర్ణాహుతి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, తోటకూరి భద్రయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దుం డిగల శబరినాథ్, సీనియర్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి శ్రీను, కొమ్మినేని శ్రీను, జన్నారపు లింగ య్య, దండగల దేవేందర్, వేద పండితు లు, భక్తులు, గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## బొగ్గు ట్రాక్టర్ పట్టివేత, కేసు నమోదు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి01;**

అశ్వాపురం డి ఆర్ సి సి రోప్ వే ద్వారా హెవీ వాటర్ ప్లాంట్ కు సరఫరా అయ్యే ఐదు క్వింటాళ్ల బొగ్గును దొంగిలించుకుని ట్రాక్టర్లో వెళ్తుండగా ఆదివారం ఉదయం తెల్లవారుజామున అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి ట్రాక్టర్ ను స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. తోగ్గుడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గోవింద శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకున్నారు. అతనిని విచారించగా మణుగూరు కు చెందిన ఉడతనేని శీను గొందిగూడెం వద్ద గల తన ఇటుకల బట్టికి అట్టి బొగ్గును తరలిస్తున్నాడని తెలిపినాడని, ఇరువురిపై కేసు నమోదు చేశామని సీఐ అశోక్ రెడ్డి తెలిపారు.

## స్కార్పియో వాహనాన్ని ఢీకొన్న లారీ

**టేకులపల్లి మార్చి 1 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం ఇండియన్ ఆయిల్ బంక్ సమీపంలో కొత్త తండా (పి) మాజీ సర్పంచ్ పాపా నాయక్ ఆగి ఉన్న స్కార్పియో వాహనాన్ని లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో ప్రమాదంలో ఎలక్ట్రికల్ పోల్ ఢీకొని వాహనం నుజ్జు నుజ్జు అయింది ప్రమాదంలో అందులో వ్యక్తి లేకపోవడంతో పెద్దగండం తప్పిందని అనుకోవచ్చు కానీ లారీ డ్రైవర్ నిరక్ష్య వైఖరి నడపడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## రెండు ఇసుక ట్రాక్టర్ల డీ ఒకరు మృతి

**చింతకాని ప్రభాతవార్త మార్చి 1**

మండల పరిధిలోని నాగులవంచ గ్రామ సమీపంలో రెండు ఇసుక ట్రాక్టర్లు ఢీకొన్న ఘటనలో ఓ డ్రైవర్ మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు మేరకు ముదిగొండ మండలం గంధసిరి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న గంధసిరి, చిన్న మండవ గ్రామాలకు చెందిన రెండు ట్రాక్టర్లు నాగులవంచ సమీపంలో బొలెరో వాహనము తప్పించ బోయి



రహదారి పక్కనున్న గోతులో ట్రాక్టర్ పల్టీ కొట్టింది ఈ ప్రమాదంలో ఆ ట్రాక్టర్ నడుపుతున్న బోనకల్లు మండలం గార్లపాడు గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి శ్రీరాములు నాగయ్య 17 అక్కడిక్కడ మృతి చెందాడు సమాచారం అందుకున్న ఎస్సై వీరేందర్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని జెసిబి సాయంతో గోతిలో పడిన ట్రాక్టర్ ను బయటకు తీశారు మృతుడు నాగాయ్య ను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇట్టి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# పండితాపురంలో విజయవంతంగా ముగిసిన కళ్యాణ మహోత్సవ వేడుకలు

**భారీగా హాజరైన భక్తులు, గ్రామస్తులు**

**బందోబస్తు నిర్వహించిన పోలీసులు**

**కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం పండితాపురం గ్రా మంలో నాలుగు రోజుల పాటు ఉత్సవ క మిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ దారావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికా ర్జున్ సారధ్యంలో నిర్వహించిన శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆదివారం పూర్ణా హుతితో కార్యక్రమంతో విజయవంతంగా ముగిశాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్ర దాయ బద్ధంగా వేడుకలను నిర్వహించా రు. వేడుకలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లక్ష్మీ దంపతులు ప్రత్యేక పూ జలు నిర్వహించి ప్రారంభించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రె స్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, ధనియాకుల హనుమంతరావు, మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, తోట కూరి భద్రయ్య, యువజన కాంగ్రెస్ మండ ల అధ్యక్షులు దొడ్డ వేణు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దుండిగల శబరి నాథ్, సీనియర్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, అంబడిపూడి శ్రీను, కొమ్మినేని శ్రీను, జన్నారపు లింగ య్య, అంబటిపూడి వెంకటేశ్వర్లు, దండగ ల దేవేందర్, వేద పండితులు, భక్తులు, గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పా ల్గొని పూజలు నిర్వహించారు. కాగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సింగరేణి సీఐ ఎన్.సాగర్, స్థానిక ఎస్సై పి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## ముచ్చర్లలో అడవి పంది మాంసం స్వాధీనం



**కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:**

అడవి పంది మాంసం ను ఫారెస్ట్ అధి కారులు, సిబ్బంది స్వాధీనం చేసుకొని ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు తాళ్లగూడెం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి. శిల్ప, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. నాగరాజు కథనం మేరకు ఇలా ఉన్నాయి. ముచ్చర్ల గ్రామానికి చెందిన ఆముదాల వెంకటేశ్వ ర్లు, ఆముదాల కృష్ణయ్య లు 8 కిలోల అడవి పంది మాంసం ను గుర్తుతెలియ ని వ్యక్తుల వద్ద కొనుగోలు చేశారు. కొనుగో లు చేసిన మాంసమును ఇరువురు భాగా లు వేస్తుండగా సమాచారం అందుకున్న వారు ఆ ప్రదేశానికి చేరుకొని వారి వద్ద నుండి అడవి పంది మాంసం స్వాధీనం చేసుకున్నారు. ఇరువురి పై కేసు నమోదు చేసినట్లు వారు

# నిహ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సొసైటి మాజీ చైర్మన్

**బయ్యారం, మార్చి1, ప్రభాతవార్త:**

బయ్యారం మండలం జగ్గతండా పంచాయతీలో చల్లా లక్ష్మినారాయణ నూతనంగా నిర్మించిన నిహ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు తక్కువ ఖర్చుతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నిహ ఏసీ ఫంక్షన్ హాల్ అందరికి అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, తమ్మిశెట్టి కుమారి, బోడ రమేష్, తమ్మిశెట్టి వెంకటపతి, నాగేశ్వరరావు, చంటి, నాగరాజు, కొమర శ్రీను, గుట్టయ్య, ఉపేందర్, రవి, వెంకన్నావు, మహేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**-పాల్గొన్న ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

**మహబూబాబాద్/మరిపెడ, మార్చి1, ప్రభాతవార్త:**

సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ 287 జయంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లాలోని మరిపెడ మండల ఎంపిడివో కార్యాల యంలో బోగ్‌బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి కురవి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వీరన్ననాయక్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా వేడుక వద్దకు చేరుకున్నారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్ బోగ్‌బండారో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం అయిన సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడువాలని, యువత చెడుమార్గాన్ని వదలాలని, భక్తిమార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. పాడిపంటలు బాగుండాలని బంజారా సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని సూచించారు. ఈ వేడుకలో డాక్టర్ నెహ్రూనాయక్, అంబటి వీరభద్రం, రవీందర్ రెడ్డి, వెంకటరెడ్డి, డాక్టర్ కరుణాకర్, రాజ్‌కుమార్‌జాదవ్, రామునాయక్, శ్రీరామ్‌నాయక్, శరత్‌నాయక్, గోపానాయక్, విజయ్, లింగ్యనాయక్, జిల్లా, మండల అధికారులు, బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏనుగల్ గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**పర్వతగిరి, మార్చి 1, ప్రభాతవార్త**

మండలంలోని ఏనుగల్ గ్రామంలో 2001- 02లో పదో తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థు లు గెట్‌టుగేదర్ పార్టీ ఆదివా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఆనాటి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వారి యొక్క పూర్వజ్ఞాపకాలు అనుభవాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి యొక్క జ్ఞాపకాలను వారి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా పసునూరి ఎల్లయ్య, రామూర్తి, నరసింగం, అటెండర్ పాష తదితరులు పాల్గొన్నారు.



## రహదారుల అభివృద్ధికి కృషి

**కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో రహ దారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ వడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం గ్రామంలో గుంతల మయంగా ఉన్న రహ దారులలో మట్టి పోసి చదును చేశారు. బురద మయంగా ఉండి నడవడానికి కూడా వీల్లేకుండా ఉన్న ప్రదేశంలో రోడ్డు ఏర్పాటు చేశారు. రహదారులకు ఇరువై పులా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. వేసవికాలం దృష్ట్యా ముం దు జాగ్రత్తగా మంచినీటి మోటార్ రిపేరు పనులను కూడా నిర్వహించారు. అనంత రం వారు మాట్లాడారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరిం చారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరిం చాలని కోరారు. గ్రామ పెద్దలు సామ మోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మొర్రి మేకల నాగయ్య, బాబు, వార్డు సభ్యులు జానపాటి వీరన్న, సదేవుడా నరేష్, నిమ్మల సైదులు, కదారి సైదులు, పంచాయతీ సిబ్బంది, సత్యం, మోషే, స్థానికులు తదితరులు పాల్గొన్నా రు.

## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆదివారం నేత్రానంత పర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యా న్ని భక్తులకు





వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన అర్చకుడు అమరవాది మధుసూదనాచార్యులు... శ్రీస్వామి వారికి విశ్వక్సే నపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగ ళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్య ధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగి సింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపో యారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఆర్టీసీ డీఎంకు జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసు జారీ

**భద్రాచలంక్రైం,ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 27వ తేదీన జరిగే సీతారాముల కళ్యాణానికి ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్ల గురించి ఆదివారం రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, పౌరసంబంధాల అధికారి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ జంగయ్య గైర్హాజరయ్యారు. ఈ తరుణంలో జిల్లా కలెక్టర్ అంకిత్ గైర్హాజరుకు గల కారణాలు తెలపాలని షోకాజ్ నోటీసు జారీ చేశారు.

## రేపు చంద్రగ్రహణం సందర్భంగా భద్రాద్రి దేవస్థానం తలుపులు మూసివేత

**భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం తలుపులను చంద్రగ్రహణం సమయంలో మూసివేయడం జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ నెల 3వ తేదీన దేవస్థానంలో తెల్లవారుజామున 3 గంటలకు జరిగే సుప్రభాతం, ఆరాధన, సేవాకాలం, నివేదన జరిపి ఉదయం 6.30 గంటలకు తలుపులు తెరిచి ఉదయం 7.30 గంటలకు దర్శనాల అనంతరం మధ్యాహ్న ఆరాధన జరిపి ఉదయం 8.30 గంటలకు ఆలయం తలుపులు మూసి వేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం సాయంత్రం 7 గంటలకు తలుపులు తెరిచి ఆలయ శుద్ధి, శాంతి హోమాలు జరిపి, ప్రభుత్వుత్సవం, వసంతోత్సం, అంకురార్పణ జరిపిన అనంతరం రాత్రి 8.30 గంటలకు దర్శనాలు ప్రారంభం అవుతాయని తెలియజేశారు. అదేవిధంగా, ఈ నెల 3,4వ తేదీలలో నిత్యకళ్యాణం, పవళింపు సేవలు జరుపవడవని వెల్లడించారు.

## ఆధ్యుడు లేకుండానే మొదటి సారి నదీహారతి

### -జితేష్ వీ.పాటిల్ లేని లోటు స్పష్టం

**భద్రాచలం,ప్రభాతవార్త :**



భద్రాచలంలోని పవిత్ర గోదావరి నదికి ప్రతి ఆదివారం హారతి ఇవ్వాలని నాటి భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ భీష్మించి ఈ నూతన సాంప్రదాయానికి ఆద్యం పోశారు. ఖచ్చిత అధికారిక పర్యటనల మినహా, జిల్లాలో ఏ మూలన ఉన్నా సరే తప్పకుండా ఆదివారం సాయంత్రం భద్రాచలం చేరుకుని గోదావరి నదీ హారతిని కన్నులారా తిలకించి పులకరించేవారు. కానీ ఇటీవల జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీలలో భాగంగా జితేష్ వీ.పాటిల్ బదిలీ అవ్వగా .. ఈ ఆదివారం కలెక్టర్ లేకుండానే గోదావరి నదీ హారతి కార్యక్రమం కొనసాగింది. దీంతో ప్రతి ఆదివారం ఈ మహోత్తర కార్యాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులు జితేష్ వీ.పాటిల్ బదిలీ అయ్యారనే విషయాన్ని మరిచి కలెక్టర్ హాజరుకాకపోవడమేంటని, తప్పకుండా వస్తారుగా అని ఒకింత విస్మయానికి గురయ్యారు. అనంతరం బదిలీ విషయాన్ని గుర్తు తెచ్చుకుని కొంత నిరాశకు గురయ్యారు.

### -ఘనంగా గోదావరి నదీహారతి

ఆదివారం సాయంత్రం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో నదీహారతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రామవజ్ఝల రవికుమార్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ విశేషమైన మాసములని, పాల్గుణ శుద్ధ త్రయోదశి ఆదివారం దివ్య క్షేత్రం భద్రాద్రిలో నిర్వహిస్తున్న గోదావరి హారతి కూడా చాలా విశిష్టమైనదని ఆయన అన్నారు. పురోహితులు పూజా కార్యక్రమాలు ప్రారంభించే వరకు నదిహారతి కార్యక్రమానికి తిలకించడానికి వచ్చే భక్తులకు సాయంత్రం ఐదు గంటల నుండి బిపిఎల్ పాఠశాల సంగీతం టీచర్ శ్యామల తమ శిష్య బృందంతో సహా వచ్చి భజన కార్యక్రమాలు మరియు విద్యార్థినిలు హర్షిత, రిషిత భరతనాట్యం నిర్వహించారని ఆయన అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను మరియు పాల్గుణ మాసానికి సంబంధించిన విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్సవం భక్తులచే సృష్టింప చేసి, పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోకకళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యములో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, సెనగలు వృద్ధులకు పంపిణీ చేయడం జరిగినదని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం సంతోష్, రామకృష్ణ అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు, సహాయ కార్యనిర్వహణాధికారి శ్రావణ్‌కుమార్, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, కృష్ణమాచార్య, కారంబరి కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సమేత శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అంధకారంలో ఉన్న ఇళ్లకు విద్యుత్ వెలుగులు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్ద ఆర్లగూడెం గ్రామంలో ఉన్న అంజనాపురం సెంటర్లో నివసిస్తున్న ప్రజలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు గత ఐదు సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలు చీకట్లోనే కాలం గడుపుతున్నారు కాగా ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం వెంకటేష్ చొరవతో విద్యుత్ అధికారులు అంజనాపురం సెంటర్ కు విద్యుత్తు లైను నిర్మించారు ఆదివారం సర్పంచ్ పాయం వెంకటేష్ విద్యుత్ లైన్ ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అంధకారంలో ఉన్న ఆ సెంటర్లోని ప్రజలకు విద్యుత్ వెలుగులు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

**భద్రాచలం,ప్రభాతవార్త :**



సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## నేడు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల మండలాధికారులు హాజరు అవుతున్నందున ప్రజలు, ఇట్టి కార్యక్రమమునందు మీ యొక్క సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, అందుకు ప్రజలందరూ తప్పనిసరిగా ఈ ప్రజావాణికి వచ్చి దరఖాస్తులను సమర్పించాలని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భద్రాచలం రామాలయంలో ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభం

### -ప్రారంభించిన దేవస్థానం ఈవో దామోదర్‌రావు

**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :** వేసవికాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. ఆలయానికి పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కలిగించేందుకు ఆలయ పరిసర ప్రాంతంలో ఉచిత మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించడం ద్వారా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ ఉచిత మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని దేవస్థానం ఈఓ దామోదర్ రావు ప్రారంభించారు. వేసవి కాలం మొత్తం భక్తులకు నిరంతరం మజ్జిగ అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. భక్తులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని దేవస్థానం అధికారులు సూచించారు.



# నిత్యం ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తున్న సర్పంచ్...

**- హమాలి కాలనీ సర్పంచ్ గుగులోత్ ప్రేమిందర్ నాయక్**



**లక్ష్మీ  ృదేవిపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:**

నిత్యం ప్రజా సమస్యలపై యువ సర్పంచ్ గుగులోత్ ప్రేమిందర్ నాయక్ దృష్టి సారిస్తున్నారు. ఎంతోకాలంగా వీధిలైట్లు లేక పోవడం వలన గ్రామంలో మొత్తంగా వీధిలైట్లు వేయించి, లో వోల్టేజ్ సమస్యతో బాధపడుతున్న హమాలీ కాలనీ గ్రామ ప్రజలకు కొత్తగా ఒక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయించారు. అదనంగా విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు వేయించడమే కాక అపరిశుభ్రతతో రోడ్ల ప్రక్కన గల చెత్తను శుభ్రం చేయిస్తూ ప్రజలతో మమేకమై ప్రతిరోజు ప్రజా సమస్యలు తెలుసుకొని వారి అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ శభాష్ సర్పంచ్ అని ప్రజలందరూ కొనియాడుతున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్లపల్లి రాజు, 8వ వార్డు సభ్యులు కాటా యాకయ్య, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు శేషాద్రి వినోద్, మల్లు జ్యోతి బస్, పాష తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎలక్షన్‌లో మాదిగలకి అన్యాయం

**- రేవంత్ యువసేన అధ్యక్షులు వానపాకుల రాంబాబు**



**పాల్వంచ టౌన్, మార్చి 1 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ ఎలక్షన్ లో మాదిగల కి తీవ్రంగా అన్యాయం జరిగిందని రేవంత్ యువసేన అధ్యక్షులు వానపాకుల రాంబాబు ధ్వజమెత్తారు. స్థానిక పాల్వంచ ప్రెస్ క్లబ్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పాల్వంచలోని 27 డివిజన్లో ఒక్క డివిజన్లో కూడా మాదిగ సామాజిక వర్గానికి కార్పొరేటర్లుగా నియమించకపోవడం వలన మాదిగల నిరక్ష ్యల్లో చేయడం వలన కాంగ్రెస్ పార్టీ బలహీన పడినదన్నారు. సిపిఐ పార్టీ మూడు డివిజన్లో మాదిగ సామాజిక వర్గానికి బీఫాములు ఇచ్చి మాదిగల సింపతి పడటం వలన సిపిఐ పార్టీ బంపర్ మెజార్టీతో మేయర్ పదవిని అలంకరించడం జరిగినది. ఈ నిరక్ష ్యల్లో వలన పాల్వంచలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో వలసవాదులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను మాదిగ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ అవమానాలకు గురిచేస్తూ పదవులకు పార్టీలకు దూరం పెడుతున్న సందర్భంలో ఈ ఒక ప్రెస్ మీట్ ద్వారా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి మేధావులకి ప్రజాస్వామ్య వాదులకు మాదిగ సామాజిక వర్గం తరఫున ఈ విషయాన్ని తెలియజేయుట కొరకు మాదిగల లావణ్య పట్టా భూములు ఉన్నటువంటి 817 సర్వేనెంబర్ భూమి 727 సర్వేనెంబర్ భూమిలో రేవంత్ నగర్ గా నామకరణ చేసి కాంగ్రెస్ పార్టీ రేవంత్ యువసేన నాయకత్వంలో గుడిసెలు వేసి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే వరకు కాంగ్రెస్ పార్టీని గద్దలెక్కించే వరకు పోరాడాలని ప్రజలకు సూచించిన సందర్భాలు కానీ కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత వలసవాదులు అగ్రవర్ణాలు ఈ పార్టీలో చేరి సామాజికంగా మాదిగలకు న్యాయం చేయకుండా మాదిగల భూములు గుంజుకున్న భూ కబ్జాదారుల్ని పార్టీలో చేర్చుకొని అవమానాలు పరుస్తూ సామాజిక మాదిగ వర్గాన్ని పార్టీకి దూరం పెడుతున్న సందర్భం ప్రజలు గమనించాలని చెప్పి ఆది నాయకత్వం గమనించాలి కోరారు.

# నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి

**- తెలంగాణ రాష్ట్ర డీజిపి శివధర్ రెడ్డి**

- సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల మూలాలపై దృష్టి, సరిహద్దు రాష్ట్రాల నుంచి ఇసుక అక్రమ రవాణా పూర్తిస్థాయిలో కట్టడి
- పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పోలీస్ గృహ భవనాలను ప్రారంభించిన డిజిపి



**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర డీజిపి బి. శివధర్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో పర్యటన సందర్భంగా ఆదివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు చేరుకున్న రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ముందుగా సాయిధ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. మల్టీ జోన్ ఐజిపీ చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతంపలికారు. పోలీస్ హెడ్ క్వాటర్స్ లో నిర్మించిన పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అదేవిదంగా అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గృహ భవనాలను మల్టీ జోన్ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి తో కలసి డిజిపి ప్రారంభించారు.పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పోలీస్ ఫ్యామిలీ గృహ భవనాలను పరిశీలించారు. టెన్నిస్, పికిల్ బాల్, షటిల్ కోర్ట్, నిర్మిస్తున్న ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ద్వారా పోలీస్ సిబ్బంది, పోలీస్ పిల్లలను ఉత్తమ క్రీడాకారులను చేయడం లక్ష ్యంగా నిర్మితమైతుందని అన్నారు. అదేవిదంగా నిత్యం విధినిర్వహణలో ఉండే తెలంగాణ పోలీస్ సిబ్బంది కుటుంబాలకు మెరుగైన వసతి కల్పించడం ద్వారా పోలీస్ సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరచే ఉద్దేశంతో జిల్లా కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గృహ భవనాలను నిర్మించామని డిజిపి తెలిపారు. అనంతరం పోలీస్ శిక్షణ కేంద్రంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశంలో పాల్గొని జిల్లా వ్యాప్తంగా నేర గణాంకాలు, ముఖ్య కేసుల దర్యాప్తు పురోగతి, శాంతి భద్రతా చర్యలు, మహిళలు, శిశువుల భద్రత, సైబర్ నేరాల, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా పై చేపడుతున్న చర్యలు, పలు అంశాలపై విస్తృత సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డీజిపి మాట్లాడుతూ..తెలంగాణ పోలీసుశాఖకు దేశంలోనే మంచి పేరుందని, ఇతర రాష్ట్రాలతో పోల్చితే నేరాల నియంత్రణలోనూ.. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలోనూ ముందువరుసలో ఉన్నామని తెలిపారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల మరణాలు, మాదకద్రవ్యాలు...ఇప్పుడు తెలంగాణ సమాజం ముందున్న పెనుసవాళ్లని వీటి నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థలు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ), ఈగల్ దేశంలోనే అత్యున్నతంగా పనిచేస్తున్నాయని అన్నారు. డ్రగ్స్ ముఠాలు తెలంగాణ నుండి వెళ్లిపోయేలా చేయడంలో కీలకంగా వ్యవహరించిందన్నారు. ˆపదేళ్లుగా సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, ఇది సాధారణ సమస్య కాదని పేర్కొన్నారు. స్వీయ అవగాహనతోనే సైబర్ మోసాలకు కళ్లెం వేసేందుకు ఇంటి గుమ్మం వద్దకు ప్రచారాన్ని తీసుకెళ్లాలనే లక్ష ్యంతో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ రూపొందించిన ఖిసైబర్ సింబాఖి కార్యక్రమం జిల్లాలో అమలు చేయడం ద్వారా సైబర్ నేరాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు.రోడ్డు ప్రమాదాలు తీవ్ర సమస్యగా మారుతోందని, రోడ్డు ప్రమాదాల విషయంలో దారుణమైన రికార్డులు నమోదు అవుతున్నాయని, ప్రతి సంవత్సరం వేలాది మంది యువత మరణిస్తున్నారని, ఇది తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని అన్నారు. ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తులు సురక్షి తంగా ఇంటికి చేరాలని లక్ష ్యంతో చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే రోడ్డు ప్రమాదాలపై సీరియస్ దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఖిప్రజాపాలనప్రగతి ప్రణాళికఖి కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని కూడ అన్ని శాఖల సమన్వయంతో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సంకల్పంతో మార్చి 25 నుండి 31 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రవాణాను ఏమాత్రం సహించబోమని, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై తనిఖీలు, నిఘా పెరగటంతో ముఠాలు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, కట్టడి చేసేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.బేసిక్ పోలీసింగ్, చట్టాలపై లోతైన అవగాహన కోసం దృష్టి పెట్టాలని, పోలీస్ స్టేషన్ రికార్డు నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు వేగంగా న్యాయం అందించేలా పోలీసు యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జిల్లా నేర ధోరణులు, పెండింగ్ కేసుల స్థితి, ముఖ్య విచారణల పురోగతి, నేర నియంత్రణకు అమలు చేస్తున్న ప్రత్యేక చర్యల వివరాలు డీజీపీకి వివరించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, కుమారస్వామి, విజయబాబు ఏసీపీ రమణమూర్తి, తిరుపతి రెడ్డి,సారంగపాణి, శ్రీనివాసులు, మహేష్, సర్వర్, సత్యనారాయణ, ఫణిందర్, సుశీల్ సింగ్, నర్సయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్..

**- అధికారుల తీరుపై జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ అసహనం**

**ఖమ్మం మార్చి 01, ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా వెలుగమట్ల ప్రాంతంలో భూదాన బాధితుల ఆవేదన కట్టలు తెంచుకుంది. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పర్యటన సందర్భంగా బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. స్థానిక అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వ్యవస్థపైనే తమకు నమ్మకం పోయిందని ఆవేదన వ్యక్తం చేయడం అక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. బాధితుల కన్నీటి గాథలు విన్న హుస్సేన్ నాయక్, అధికారుల సమన్వయ లోపాన్ని, నిర్లక్ష్యాన్ని తీవ్ర స్థాయిలో ఎండగట్టారు.బాధితులు తమకు కనీసం తినడానికి తిండి, త్రాగడానికి నీరు కూడా అందించడం లేదని హుస్సేన్ నాయక్ ముందు కన్నీరుమున్నీరయ్యారు. అధికారులు మాత్రం తాము రెండున్నరకే భోజనాలు పెడుతున్నామని బుకాయించే ప్రయత్నం చేయగా, బాధితులు ఆ వాదనను తీవ్రంగా ఖండించారు. కేవలం ఉన్నవారికే భోజనాలు అందుతున్నాయని, పేదలకు న్యాయం జరగడం లేదని వారు ఆరోపించారు. కనీసం చంటి పిల్లలకు పాలు కూడా దొరకని దయనీయ పరిస్థితి అక్కడ నెలకొందని ఒక మహిళా బాధితురాలు కన్నీటి పర్యంతమయ్యారు. బాధితులు తాత్కాలికంగా తలదాచుకుంటున్న అంబేద్కర్ భవన్‌ను కూడా ఖాళీ చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని, దీనితో తాము రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని వారు వాపోయారు.ప్రభుత్వం, ఎంఆర్ఓ, కలెక్టర్ల తీరుపై బాధితులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పరిస్థితి తీవ్రతను, బాధితుల ఆక్రందనలను ప్రత్యక్షంగా చూసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అధికారులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బాధితులకు వెంటనే భోజనాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను గట్టిగా ఆదేశించారు. బాధితులు చెబుతున్న సమస్యలకు, అధికారులు ఇస్తున్న సమాధానాలకు మధ్య ఎలాంటి పొంతన లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, దొంగల సత్యనారాయణ, పివి రమేష్, నున్న రవికుమార్,పుల్లారావు యాదవ్, రవి రాథోడ్, వీరవెల్లి రాజేష్, దొడ్డ అరుణ, శ్యాం రాథోడ్, జ్వాల నరసింహారావు, ఏలూరు నాగేశ్వరరావు, అత్తి విజయ రెడ్డి, ఒకదాని రామకృష్ణ , జాటోత్ మధు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నాయకపోడ్ యువకులకు వాలిబాల్ కిట్లు అందజేసిన కాటారపు శేఖర్

**మహాదేవపూర్, మార్చి 1, ప్రభాతవార్త :**



ఆదివాసీ యువకులు క్రీడల్లో నైపుణ్యం సాధించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కాటారపు శేఖర్ గురువారం కాళేశ్వరం గ్రామంలోని యువకులకు వాలిబాల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతిభావంతమైన యువకులకు క్రీడా సామగ్రిని అందించి, వారి ప్రతిభను పోషించేందుకు శ్రమించారు. కాటారపు శేఖర్ మాట్లాడుతూ..ఆదివాసీ మేధలు దేశవ్యాప్తంగా క్రీడల్లో మెరిసిపోవాలని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ గ్రామీణ యువతకు మద్దతుగా నిలుస్తుందన్నారు. వాలిబాల్ వంటి ఆటల్లో ఆసక్తి పెంచి, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలోఇనుముల వెంకటేష్, ఇనుముల రాకేష్, మంగాయి శ్రీనివాస్, పెద్ది కిరణ్, బెల్లంకొండ రవి, తదితరులు పాల్గొన్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు, గ్రామసభ సభ్యులు, యువకులు భాగస్వాములుగా పాల్గొన్నారు.

# మధుర బస్తీలో ఘనంగా ఇఫ్తార్ విందు

- మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్
- కొత్తగూడెం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు

**కావాలి : ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, మార్చి 1 ప్రభాతవార్త:






కొత్తగూడెం పట్టణంలోని మధుర బస్తీలో ఆదివారం సాయంత్రం జమాతే ఇస్లామీ హింద్ కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై, ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి, సోదరభావానికి నిలువుటద్దాలని, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జమైత్ ఇస్లామీ హింద్ నాయకులు, మైనార్టీ సంఘాల ప్రతినిధులు జహంగీర్, నయీం ఖురేషి, అబిద్ హుస్సేన్, దస్తగిరి, తాజుద్దీన్‌ఖిలతో పాటు ప్రముఖ నాయకులు ఎర్ర లింగేశ్వర్, మద్దెల శివకుమార్, జర్పుల ఉపేందర్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు.

# తుల్జా భవాని ఆలయంలో భోగ్ బండారో...

పాల్వంచ టౌన్, మార్చి 1 ప్రభాతవార్త:





స్థానిక కే ఎస్ పి రోడ్ భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీ జగదాంబ దేవి తుల్జా భవాని ఆలయంలో బుడియా బాపు వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలు భోగ్ బండారు కార్యక్రమం జగదంబ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు తేజావత్ రాములు మహారాజు ఆధ్వర్యంలో సాధుసంతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రతి తండా, ప్రతి గూడెంలో సేవాలాల్ మహారాజ్ బుడియా బాపు మహారాజ్ హాథిరాం మహారాజ్ భాసం భావ మహారాజ్ లింగ బాచి యా మహారాజ్ వారి జెండాలు వారు చేసిన సేవలు ప్రత్యేక గుడాలు తండాలో వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ వీరు నాయక్ కేశవ నాయక్ గణేష్ మహారాజ్ కాశీ రామ్ మహారాజ్ శంకర్ సాదు బదియాసాదు సోముల సాదు సురేష్ నిరోషా బాయ్ కిషోర్ బాయ్ తేజావత్ కుమార్ నాయక్ జాటోత్ కుమార్ నాయక్ సాధువులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం

- కొత్వాల దంపతులను సన్మానించిన ముస్లిం మైనార్టీ నాయకులు

పాల్వంచ టౌన్, మార్చి 1 ప్రభాతవార్త:






ముస్లిం మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం అనీ, మైనారిటీలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ కే మద్దతు తెలుపుతున్నారని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పాత పాల్వంచ 46వ డివిజన్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించిన కొత్వాల విమలాదేవి, ఆమె భర్త కొత్వాల శ్రీనివాసరావు లను ఆదివారం ముస్లిం మైనార్టీ నాయకులు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. పాత పాల్వంచ ముస్లిం (జెండాల) బజార్ లో జరిపిన సన్మాన సభలో కొత్వాల మాట్లాడుతూ... ముస్లిం మైనార్టీలు ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారన్నారు. ముస్లింల ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ దే అనీ అన్నారు. ముస్లింల సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జి వాసుమల్ల సుందర్ రావు, ముస్లిం మైనార్టీ పెద్దలు షేక్ ఖాజామియా, సయ్యద్ యాకుబ్, సయ్యద్ కరీం, షేక్ అజ్మత్ అలీ, షేక్ యాకుబ్ అలీ, షేక్ షాకీర్, షేక్ బల్లు, షేక్ ఖాసీం అలీ, షేక్ యాకుబ్, షేక్ నజీర్, షేక్ మదార్ సాబ్, మహ్మద్ కలీముల్లా, షేక్ బాబా మియా, సయ్యద్ వజీర్, షేక్ గుమ్ము, కాంగ్రెస్ నాయకులు మసనం శరత్, కరుకుల సతీష్, చిన్న పండు, డ్వాక్రా మహిళలు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై తగు ఆదేశాలు


- 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

పాల్వంచ టౌన్, మార్చి 1 ప్రభాతవార్త:




కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి కొత్వాల విమలాదేవి ఆదివారం పాత పాల్వంచలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా మైసమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన విమలాదేవి తన డివిజన్ లో పర్యటించి, పలు ప్రజా సమస్యలు తెలుసుకొని, తనతో పాటు వచ్చిన మున్సిపల్ వార్డు ఆఫీసర్ చందార్కార్ తోపాటు శానిటేషన్, ఎలక్ట్రికల్, వాటర్ సప్లై సిబ్బందికి తగు ఆదేశాలు ఇచ్చారు.

## - విమలాదేవికి ఘన స్వగతం పలికిన మహిళలు




పాత పాల్వంచలోని గడియకట్ట, నాయుడుపేట, ముస్లిం (జెండాల) బజార్ లో పర్యటించిన విమలాదేవికి మహిళలు, ప్రజలు పూలు చల్లుతూ, శాలువాలతో సన్మానిస్తూ, మంగళ హారతులు పట్టారు. పాత పాల్వంచ బస్టాండ్ వద్ద గల బస్ షెల్టర్ ను, వాటర్ ట్యాంక్ వద్ద పారిశుధ్య పనులు, కమ్యూనిటీ హాల్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో డివిజన్ మహిళలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనారిటీ నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అంబరాన్నంటిన సంబురాలు...

- సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ఆదర్శనీయం
- వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్

లక్ష్మీదేవిపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:



సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ఆదర్శనీయమని వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. గిరిజన లంబాడీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జాక్ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి రైల్వే స్టేషన్ మీదుగా ఎదురుగడ్డ వరకు సంత్ సేవాలాల్ మహారాజ్ శోభయాత్ర ను లంబాడీ సంస్కృతి, సంప్రదాయ నృత్యాల నడుమ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డలో మహా భోగ్ భండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా శాసనసభ్యులు మళోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు.సేవాలాల్ చిత్ర పటానికి పూల మాల వేసి లంబాడి సంస్కృతి సంప్రదాయ పద్ధతిలో మహా భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ... మన దేశ వ్యాప్తంగా 15 కోట్ల మంది బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.లంబాడీల ఆదర్శమూర్తి సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశ వ్యాప్తంగా తండా తండాలో జరుపుకోవడం హర్షణీయం. ప్రతి మండల, జిల్లా కేంద్రాలలో సేవాలాల్ మహారాజ్ గుడిని నిర్మించేలా కృషి చేస్తానని అన్నారు. పార్లమెంట్ భవనంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం జాతర లాగా నిర్వహించాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ భావితరానికి ఆదర్శప్రాయుడని, లంబాడీల జీవనస్థితిగతులు తండాల స్థిర నివాసం సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పిన గొప్ప యోధుడని కొనియాడారు .సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి ఫిబ్రవరి 15వ తేదీన జయంతి మహోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా చేస్తుందని పేర్కొన్నారు.జి.ఎల్.ఎస్ జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సేవాలాల్ ఆలయం, బంజారా భవన్ నిర్మాణాలకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని,రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోని నిధులు మంజూరు చేయాలని కోరారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్, ఉప మేయర్ మూడ్ గణేష్, లలిత కుమారి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మళోత్ విగ్నేష్ నాయక్, న్యాయవాది రమేష్ నాయక్, వైస్ చైర్మన్ ప్రసాద్ నాయక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, మండే వీర హనుమంత రావు,అర్జున్ రావు, లు హథీరామ్, గడ్డం శ్రీనివాస్, వీరన్న, లావూరి శ్రీనివాస్, ప్రేమ్ చంద్, భోజ్యా నాయక్, దేవ్ సింగ్, ఎదురుగడ్డ సర్పంచ్ బట్టు అరుణ్ నాయక్, ఉప సర్పంచ్ భూక్య జయ జేఏసీ ప్రధాన కార్యదర్శి ధారావత్ సురేష్ నాయక్, వెంకట్ నాయక్, కారుకొండ సర్పంచ్ భారతి బలరాం నాయక్, భట్టు జుంకీలాల్, కృష్ణ, కార్పొరేటర్లు డాక్టర్ స్వప్న, లచ్చిరాం, రతన్ లాల్ ,కుమార్ లాల్,శంకర్, సాయి కృష్ణ, చంటి, నాగరాజు, సురేష్, దుర్గ ప్రసాద్, శంకర్, రమేష్ బాబు, మోహన్, నాయక్ సేవ్య, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ పోరు అమరుల త్యాగాలు మరువలేం

**- మాదిగ అమరులకు ఘన నివాళి..**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్**

**మధిర ప్రభాతవార్త :** మూడు దశాబ్దాలకు పైగా జరిగిన ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఉద్యమానికి ముందుండి అమరులైన వారి త్యాగాలను జాతి విస్మరించదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ అన్నారు. ఆదివారంమాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా మధిర నియోజకవర్గ కేంద్రంలో మధిర మండల ఇంచార్జ్ పార్శపు ఏనొక మాదిగ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి సునీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ కోసం ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభమైన ఉద్యమం చరిత్రలో అణగారిన వర్గాల హక్కుల కోసం జరిగిన పోరాటంగా చరిత్రలో నిలిచిందన్నారు. జాతి ఆకాంక్షను వర్గీకరణ సాధనలో మాదిగల అమరుల త్యాగాలను వర్ణించలేమని జాతి పట్ల వారికున్న నిజమైన త్యాగస్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉద్యమాలకు మందకృష్ణ మాదిగ



సారథ్యంలో ప్రయాణిస్తామని అన్నారు. ప్రతి మాదిగ బిడ్డ పని చివర శ్వాస వరకు వర్గీకరణ సాధనలో ఆశువులు బాసిన వారి త్యాగాలను గుండెల్లో పెట్టుకోవాలని సునీల్ మాదిగ పిలుపునిచ్చారు. ..ఈ కార్యక్రమంలో. ఉద్యమ నాయకులు కనకపుడి శీను ఎస్.కె రంజాన్.. దేవదాస్మండల అధ్యక్షుడు మేషపోగు ఇర్మిదోర్నాల ఆంజనేయులు ఎస్.కె జమీర్ యువజన నాయకులు కూరపాటి సురేష్ రావూరి రాజా కన్నె పోగు శ్రీను నల్లమోతు కన్నా తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుగా ప్రజాపోరులో పుచ్చకాయల పాత్ర ఎనలేనిది

**- వర్ధంతి సభలో కొండలరావు**

(మధిర ప్రభాతవార్త): కమ్యూనిస్టు నాయకునిగా ప్రజా సమస్యల పోరాటంలో పుచ్చకాయల నరసింహయ్య పాత్ర ఆనిర్వచనీయమైనదని మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు నివాళులర్పించారు. ఆదివారం మదుపల్లి గ్రామంలోని పార్టీ కార్యాలయంలో ఆయన వర్ధంతి వేడుకలను నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామికవర్గ ప్రయోజనాల కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని, కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం పనిచేసిన కార్యకర్త నాయకుడు పుచ్చకాయల అని అన్నారు. కార్మిక హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలు కొనసాగించిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ ప్రాంత పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంలో ఆయన పాత్ర కీలకంగా ఉందన్నారు. మడుపల్లి పార్టీ విస్తరణకు నరసింహయ్య



ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, పంగా శేషగిరిరావు, అన్నవరపు సత్యనారాయణ, శిలువేరు శ్రీనివాసరావు, ఊట్ల కామేశ్వరరావు, ఎస్.కె కొండ, పున్నవల్లి అప్పారావు, నరసింహారావు, గోపి మడుపల్లి సిపిఐ గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే మన ప్రభుత్వ లక్షం

**- సర్పంచిలు మంచి పాలన అందించాలి**

**- నూతనంగా ఎన్నికైన సర్పంచిల సన్మాన సభలో మంత్రి పొంగులేటి**

చర్ల, మార్చి 1,( ప్రభాతవార్త ):



నూతనంగా ఎన్నికైన సర్పంచిలు మంచి పాలన అందించి ప్రజా అభిమానాన్ని చూరగొనాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం చర్ల మండల పర్యటనకు వచ్చిన ఆయన స్థానిక వెంకటలక్ష్మీ ్ర కళ్యాణ మండపంలో జరిగిన నూతన సర్పంచిల సన్మాన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మనది చేతల ప్రభుత్వం అని పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమీలేదని మొత్తం అప్పులు చేసి రాష్ట్రాన్ని అదోగతిపాలు చేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు సొంతి కల నెరవేస్తామని మొదటి విడద ఇందిరమ్మ ఇళ్ల పక్రియను దాదాపు పూర్తి చేసామని మరో మూడు విడుతలగా ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని అన్నారు. అనంతరం





నూతనంగా ఎన్నికైన చర్ల దుమ్ముగూడెం భద్రాచలం సర్పంచ్లకు పట్టు వస్త్రాలను మెమోంటో ను అందచేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**- మెరుగైన వైద్యం అందాలి:**

మారుమూల ప్రాంతంలో పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించే బాధ్యతలు దేవుళ్ల తో సమానులైన వైద్యులు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. చర్ల లో రూ.10.79 కోట్లతో చేపటనున్న 30 పడకల ఆసుపత్రి భవన సముదాయాలకు ఆదివారం శంకుస్థాపన చేశారు. చర్ల ఆసుపత్రు లో చక్కటి వైద్యసేవల అందిస్తున్న వైద్యులు అదే స్ఫూర్తి తో ముందుకు సాగాలన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు వైద్య సేవలను అందించే కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. వైద్యంలో అన్ని ప్రాంతాల కంటే భద్రాచలం రోల్డ మోడల్ గా మార్చే బాధ్యతని వైద్యుడైన ఎం ఎల్ ఏ వెంకట్రావు అడుగులు వేయాలని అందుకు సంపూర్ణ బాధ్యతను తీసుకుంటామన్నారు. ప్రజలకు మంచి చేసే ప్రతీ పనినీ బాధ్యత గా తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో పంచాయతీ సర్పంచుల ను మంత్రి సన్మానించారు. ఎంపీ బలరాం నాయక్, ఎంఎల్ ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు, కలెక్టర్ అంకిత్, పీవో రాహుల్, ఏ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీ సీ హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు అధికారుల పాల్గొన్నారు.

# నేడు మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం. ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలంలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా లో సోమవారం అంతరాయం ఏర్పడుతుందని మిషన్ భగీరథ సిబ్బంది తెలిపారు ములకపాడు గ్రామం వద్ద విద్యుత్ స్తంభాల నిర్మాణంలో



పైపులైన్ లీకేజీ వచ్చిందని అట్టి లీకేజీని అరికట్టి మంగళవారం మంచినీటి సరఫరాను పునరుద్ధరిస్తామని అంతవరకు ప్రజలు ప్రత్యామ్నాయాన్ని చూసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు





# మున్సిపాలిటీలో ముమ్మరంగా శానిటేషన్ పనులు

**- ప్రధాన రహదారి వీధిదీపాల వరమ్మత్తులు**

**- ఆయా వార్డుల్లో పనులను పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్లు**

(మధిర ప్రభాతవార్త):



కొత్తగా ఎన్నికైన పాలకవర్గం మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత తొలి బాధ్యతలలో భాగంగా మధిర పట్టణంలో ప్రధాన సమస్యలుగా ఉన్న శానిటేషన్ వీధిదీపాల ఏర్పాట్లపై దృష్టి సారించారు. కమిషనర్ అరిగల సంపత్ కుమార్ నేతృత్వంలో శానిటేషన్ ఎలక్ట్రికల్ విభాగాలకు చెందిన సూపర్వైజర్లు క్షేత్రస్థాయి సిబ్బందితో గడిచిన రెండు రోజులుగా పనులను చేపడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కొనసాగుతున్న శానిటేషన్ పనులతో ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే దెందుకూరు ఖమ్మం ప్రధాన రహదారి పై సెంట్రల్ లైటింగ్ కు సంబంధించి నెలకొన్న మరమ్మత్తులను పరిష్కరించి కొత్త లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే వీధులలో కూడా లైట్లు మరమ్మతులు చేయించి చర్యలను కొనసాగిస్తున్నారు. వీటిన గ్రామాలు గా ఉన్న జీలుగుమాడు అంబర్పేట ఇల్లందులపాడు మడుపల్లి గ్రామాలలో ప్రత్యేక డ్రైవ్ కొనసాగించనున్నట్లు పాలకవర్గం తెలిపింది. ఇదిలా ఉండగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హామీల అమలులో భాగంగా పట్టణంలో అభివృద్ధి పనులకు గాను మంజూరైన రూ. 15 కోట్ల నిధులతో అంతర్గత రహదారుల నిర్మాణం డ్రైన్ ల నిర్మాణం ఇతర పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు వారు వెల్లడించారు. శాశ్వత పనుల కోసం మంజూరు చేసిన 165 కోట్ల రూపాయల పనులకు సంబంధించి త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తికానున్నదని కమిషనర్ తెలిపారు. పాలకవర్గం మున్సిపల్ యంత్రాంగం ప్రజల నుండి వచ్చే సమస్యల ఫిర్యాదులను పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉండడం జరుగుతుందని చైర్ పర్సన్ సామినేని సుజాత తెలిపారు.

# మధిర నుండి నెమలి జాతర ప్రత్యేక బస్సులు

**మధిర ప్రభాతవార్త :** నెమలి శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం (జాతర )సందర్భంగా మార్చి 2వ తేదీ సోమవారం మధిర బస్టాండ్ నుండి గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణానికి (నెమలి జాతరకు) ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 2వ తేదీ(సోమవారం )తెల్లవారుజామున ఉదయం 5 గం.ల నుండి మధిర బస్టాండ్ నుంచి బస్సులు అందుబాటులో ఉంటాయని అదేవిధంగా ఆరోజు రాత్రి స్వామి వారి కళ్యాణం అయిపోయేంత వరకు కూడా నెమలి నుంచి మధిరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సదవకాశాన్ని మధిర పరిసర ప్రాంతాల భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డిఎం కోరారు. మధిర నుండి నెమలిచార్జీ వివరములుపెద్దలకు:60/పిల్లలకు :30/భక్తులు రద్దీని అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.



# ఉరుకులు పరుగుల జీవితానికి ఆటవిడుపు ఎంతో అవసరం...

- రెండో రోజు అదే జోరు
- వార్త మెగా విఐపి క్రికెట్ టోర్నమెంట్‌కు అనూహ్య స్పందన
- రెండో రోజు పోటీలను ప్రారంభించిన డి.ఎస్.పి ఆదినారాయణ
- పోటాపోటీగా తలపడిన జట్లు





కొత్తగూడెం, మార్చి 1 ప్రభాతవార్త:
ప్రస్తుతం ప్రతి ఒక్కరు ఉరకలు పరుగుల జీవితమే గడుపుతున్నారని, ఇలాంటి బిజీ షెడ్యూల్లో ఆటవిడుపు ఎంతో అవసరమని కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ అన్నారు. వార్తాపత్రిక 30వ వార్షికోత్సవం సందర్భంగా వార్తాపత్రిక కొత్తగూడెం స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్త మెగా వీఐపీ క్రికెట్ టోర్నమెంట్ రెండో రోజు పోటీలను ఆయన పాల్గొని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని విధి నిర్వహణలో ఎంత బిజీగా ఉన్నా రోజుకు ఒక అరగంట సమయం అయిన వ్యాయామం క్రీడలకు కేటాయిస్తే బాగుంటుందని చెప్పారు. రోజు ఏదో ఒక స్ట్రెస్ తోనే ఉంటామని దాని నుండి రిలీఫ్ కోసం ఇలా పోటీలు నిర్వహించుకోవడం బాగుందన్నారు. వార్తాపత్రిక కేవలం వార్తలకే పరిమితం కాకుండా సమాజ హితం కోరుతూ ఇలాంటి క్రీడా పోటీలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రెండవ రోజు ఆట ముగిసే సమయానికి వార్త దిన పత్రిక వారు రెండు మ్యాచులు నిర్వహించడమైనది. మొదటగా డాక్టర్ టీం వర్సెస్ జసింగరేణి టీం తలపడగా డాక్టర్ టీం మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 15 ఓవర్లలో 96 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ దిగిన సింగరేణి జట్టు 12 ఓవర్లలోనే లక్ష్యాన్ని సాధించి డాక్టర్స్ జట్టుపై విజయం సాధించింది. రెండవ మ్యాచ్ ఎలక్ట్రికల్ వర్సెస్ టీచర్స్ జట్లు తలపడగా ఎలక్ట్రికల్ జట్టు 15 ఓవర్ల కు 97 పరుగులు చేయగా టీచర్స్ జట్టు 14 ఓవర్ల లో 98 పరుగులు చేసి విజయం సాధించింది. రెండో రోజు జరిగిన మ్యాచ్లను తిలకించేందుకు క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ప్రకాశం స్టేడియం మొత్తం హోరెత్తింది. క్రీడ పోటీలో పాల్గొనే చెట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్తాపత్రిక యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.






# ఖమ్మం సైక్లింగ్ క్లబ్ సభ్యుల వినూత్నంగా సైక్లింగ్ కార్యక్రమం

- కొత్తగూడెం చేరిన సైక్లింగ్ క్లబ్ సభ్యులు

కొత్తగూడెం టౌన్, మార్చి 1 ప్రభాతవార్త:





పర్యావరణ పరిరక్షణ మరియు ఆరోగ్యకరమైన జీవన విధానానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఖమ్మం సైక్లింగ్ క్లబ్ సభ్యులు వినూత్నంగా సైక్లింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఖమ్మం నుండి సైక్లింగ్ ప్రారంభించి ఖమ్మం సైక్లింగ్ క్లబ్ సభ్యులు సమూహంగా బయలుదేరి సైకిల్ పై 70 కిలోమీటర్ల ప్రయాణం పూర్తి చేసి కొత్తగూడెం చేరుకున్నారు. అనంతరం ఈ రోజు ఉదయం భద్రాద్రి కొత్తగూడెం సైక్లింగ్ క్లబ్ సభ్యులతో కలిసి సుమారు 50 కిలోమీటర్ల సైక్లింగ్ చేసి అటవీ ప్రాంతాన్ని, జగ్గారం గుత్తి కోయల నివాసాలని, పోడు భూములను, అటవీ శాఖ పెంచిన ప్లాంటేషన్లను సందర్శించారు. సిఎస్పార్ ఫారెస్ట్ సెంట్రల్ పార్క్ లో ప్రతి సభ్యులు ఒక మొక్కను నాటారు. నాటిన మొక్కలను సంరక్షి ంచడం కోసం ప్రతి సభ్యులు ఒక మొక్కకి 500 రూపాయలు చొప్పున విరాళాన్ని అందజేశారు. పర్యావరణ పరిరక్షణ మరియు ప్రకృతి సంరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం సైక్లింగ్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మహేంద్ర కుమార్ (ఆర్థోపెడిక్ సర్జన్, సూర్య హాస్పిటల్, ఖమ్మం) మాట్లాడుతూ... ఆరోగ్య రక్షణకు పాటూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రకృతి కాపాడేందుకు ఇలాంటి సైక్లింగ్ కార్యక్రమాలు సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తాయని తెలిపారు. ఖమ్మం సైక్లింగ్ క్లబ్ ఉపాధ్యక్షులు యు. కోటేశ్వరరావు (ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, కొత్తగూడెం) మాట్లాడుతూ... అడవులు, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు సుసంపన్నమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు జిల్లాల సైక్లింగ్ క్లబ్ సభ్యులు , ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ టీవీఏఈ జాక్ నూతన కమిటీ ఏర్పాటు...

కొత్తగూడెం, మార్చి 1 ప్రభాతవార్త:
టీవీఏఈ జాక్ 9 సంఘాల కలయిక తో ఏర్పడ్డ నూతన కొత్తగూడెం డివిజన్ బాడీ ని మంచికంటి భవన్ కొత్తగూడెం లో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యవర్గం సమక్షంలో ఎన్నుకోబడినది. కొత్తగూడెం డివిజన్ చైర్మన్ మోతీరామ్, కో చైర్మన్ మట్టా వసంతరావు, కన్వీనర్ రాంబాబు, కోకన్వీనర్ రాజేందర్, జాయింట్ సెక్రెటరీ ప్రతాప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, ఎన్ఆర్కే గాంధీ, రవి, రాజారావు, ట్రెజరీ గా రేఖ లను ఎన్నుకున్నారు.







చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

- జిల్లా జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, మార్చి 1 ప్రభాతవార్త:



ఈనెల 2వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఎన్ఆర్ఈజిఎస్ చట్టాన్ని పునరుద్ధరించాలి...

- పేదల పొట్టకొట్టే విధానాలు మానుకోండి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్
- జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు

పాల్వంచ టౌన్, మార్చి 1 ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పేదలకు ఉపాధి పనులు ఇవ్వకుండా అపడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం నాడు పాల్వంచలో బి. చిరంజీవి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉపాధి పనికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముడిపెట్టి పేదల పొట్టకొట్టే విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధి లేకుండా చేయడం కోసం కుట్ర పూరితంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివిక మిషన్ గ్రామీణ చట్టాన్ని కార్పోరేట్ల ప్రయోజనం కోసం తీసుకువచ్చారని ఆయన విమర్శించారు. గ్రామీణ నిరుద్యోగ నిర్మూలనకు, ఉపాధి గ్యారంటీ ఇచ్చే చట్టాన్ని ఏకపక్షంగా పార్లమెంటు లో ఎటువంటి చర్చ జరపకుండా ఆమోదించడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు,కార్పోరేట్లకు వందల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడానికి కేటాయించే నిధుల్లో నలబై శాతం తగ్గించడం సిగ్గు చేటన్నారు.కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలపై దేశ వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలతో ఆందోళన, పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు, పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల వేదింపులు ఆపాలని, బుల్డోజర్లతో కందకాలు త్రవ్వడాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,బి.చిరంజీవి, శెట్టి వినోద జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, ముదిగొండ రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు యాసా నరేష్, జంగిలి వెంకటరత్నం, అబీద, రావుజ, తేజావత్ వెంకన్న, సోలం నాగరత్నం, గండమాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# నేత్రపర్వంగా కరుణామయుని తిరు స్వరూప మహా ప్రదర్శన

- శిలువ మోస్తూ ప్రదర్శనలో పాల్గొన్న బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్
- ఖమ్మం ఆర్‌సిఎం చర్చి నుంచి కరుణగిరి చర్చి వరకు సాగిన తిరు స్వరూప వాహన యాత్ర
- నేడు కరుణగిరి వేడుకలకు హాజరుకానున్న బిషప్‌ల సంఘం జాతీయ అధ్యక్షులు కార్డినల్ బిషప్ డాక్టర్ పూల ఆంతోని



**ఖమ్మం రూరల్,ప్రభాతవార్త:** కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలు పురస్కరించుకొని ఆదివారం కరుణామయని తిరు స్వరూపం మహా ప్రదర్శన నేత్రపర్వంగా జరిగింది. ఖమ్మం వైరా రోడ్డులోని ఆర్ సీఎం జాన్ మజ్జుకోని చర్చి నుంచి కరుణగిరి చర్చి వరకు ఈ మహా ప్రదర్శన కొనసాగింది. ఈ మహా ప్రదర్శనను ఉమ్మడి జిల్లా ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలలో భాగంగా ఈ మహా ప్రదర్శనను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కరుణామయుడైన ఏసుప్రభు దివ్య బోధనలు సర్వ మానవాళికి గొప్ప రక్షణను అందిస్తున్నాయని పేర్కొన్నారు. క్రీస్తు నిర్వహించిన అద్భుత కార్యాలు విశ్వాసుల్లో ప్రేరణను నింపుతున్నాయని తెలియజేశారు. క్రీస్తు ప్రభువు సిలువ శ్రమలను శ్రమలను ప్రతి ఒక్కరూ హృదయంలో ఉంచుకొని ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని కోరారు. ఈ మహా ప్రదర్శన ప్రారంభ కార్యక్రమంలో మత గురువులు ఫాదర్ గొర్రెముచ్చు సురేష్, ఫాదర్ తలపునేని అంతోని , కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జ్యానేష్, కొమ్ము ప్రసాద్, ఎం ప్రసాద్, ఫాదర్స్ , సిస్టర్స్, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఖమ్మం ఆర్ సి ఎం చర్చ్ నుండి ప్రారంభమైన మహా ప్రదర్శన పాత బస్టాండ్, మయూరి సెంటర్, ఓవర్ బ్రిడ్జ్,కాలవోడ్డు, ఎఫ్సీఐ గోడం, బైపాస్ రోడ్డు మీదుగా కరుణగిరి చర్చి వరకు సాగింది.ఈ ప్రదర్శనలో విశ్వాసులు ఆధ్యాత్మిక గేయాలు ఆలపిస్తూ ఏసుప్రభు నామాన్ని, మరియమాత నామాన్ని స్మరిస్తూ యాత్రలో పాల్గొన్నారు. కరుణగిరి పుణ్యక్షేత్ర వేదికపై విశ్రాంత బిషప్ మైపన్పాల్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ విశ్రాంత బిషప్ మైపన్ పాల్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేత్రాసనం ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ సురేపల్లి ఐజక్ , ఫాదర్ వి జి శౌరి, కరుణగిరి డైరెక్టర్ జ్యానేష్, ఫాదర్ కొమ్ము ఆంతోనీ, ఫాదర్ జయరాజు, పలు నిర్వహణ సంఘాల బాధ్యులు , బ్రదర్స్, సిస్టర్స్ పాల్గొన్నారు. నేడు హాజరుకానున్న బిషప్‌ల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూల అంతోని .జగద్గురువు పోప్ ఎన్నికలలో ఓటు హక్కు కలిగియున్న ఆలిండియా బిషప్‌ల సంఘం జాతీయ అధ్యక్షులు , కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంతోని సోమవారం జరిగే కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. కార్డినల్ బిషప్ డాక్టర్ పూల ఆంతోని తొలిసారిగా కరుణగిరి పుణ్యక్షేత్ర వేడుకలలో పాల్గొంటున్నారని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన విశ్వాసులు పెద్ద సంఖ్యలో ఈ ముగింపు వేడుకలలో పాల్గొంటున్నారని బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు.

# వెలుగుమట్ల బాధితుల సేవలో బీఆర్ఎస్

- వరుసగా నాలుగో రోజు భోజనాలు
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఔదార్యం



**ప్రభాతవార్త ప్రతినిధి ,ఖమ్మం:**

ఖమ్మం నగర శివారు వెలుగుమట్లలోని భూదాన్ భూమిలో ఇల్లు కోల్పోయిన బాధితులకు బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలుస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు వరసగా 4వ రోజు కూడా బీఆర్ఎస్ పార్టీ భోజనాలను సమకూర్చింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఆదివారం వెలుగుమట్ల బాధితులకు అన్నదానం చేశారు. పునరావస కేంద్రాల్లో తలదాచుకుంటున్న తమకు కనీస సదుపాయాలు కూడా కల్పించడం లేదని బాధితులు వాపోతున్నారు. ఈ తరుణంలో బీఆర్ఎస్ పార్టీ ముందుకు వచ్చి సమయానికి భోజనాలు, మంచినీళ్లు అందిస్తూ అండగా ఉంటున్నారని అభినందిస్తున్నారు. వెలుగుమట్ల బాధితులకు కనీస సదుపాయాలే కాకుండా.. న్యాయపరమైన సహకారాన్ని కూడా అందజేస్తామని టిఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు. బాధితులు అధైర్యపడకుండా ఉండాలని భరోసా కల్పించారు. తమకు నాలుగు రోజుల నుంచి దగ్గరుండి భోజనాలు, మంచినీళ్లు అందజేస్తూ అండగా ఉంటున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు బాధితులు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర పిఎ సయ్యద్ ఇస్మాయిల్, బీఆర్ఎస్ నేతలు పగడాల నరేందర్, ఆసిఫ్, బురాన్, రవన్న యూత్ సభ్యులు నానబాల హరీష్, వరాల గణేష్, సాయి, రాజేష్, జగదీష్, తాళ్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# భూధాన భూములలోనే పేదలకు పక్కా ఇళ్ళు కట్టించాలి!

- పేదల ఇళ్ల కూల్చివేతకి ముగ్గురు మంత్రులే బాధ్యత వహించాలి
- భూధాన యజ్ఞం భూములను రెవెన్యూ శాఖ ఏలా స్వాధీనం చేసుకుంటుంది
- పేదలకు న్యాయం చేయకపోతే... సిపిఎం ఆందోళనలు ఉధృతం
- పోతినేని సుదర్శన్ రావు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్



**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణంలో ప్రభుత్వం కూల్చి వేసిన ఇండ్లు ఉభ్నూధాన భూములు విషయంలో మంత్రి తుమ్మల వ్యాఖ్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇళ్ల కూల్చివేత కి జిల్లా కి చెందిన ముగ్గురు మంత్రులే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడుతూ మంత్రి తుమ్మల చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని విమర్శించారు. భూధాన భూములు విలువైనవని పేర్కొనడం సరైనది కాదని అన్నారు. భూధాన భూములు దానం చేసిన వారు పేదల కోసమే దానం ఇచ్చారని గుర్తు చేశారు. 1965, భూదాన యజ్ఞ బోర్డు చట్టం కూడా ఈ భూములు పేదలకే ఇవ్వాలని చెపుతున్నదని ఆయన అన్నారు. అవి విలువ ఎక్కువున్నా, తక్కువున్నా పేదలకే చెందుతాయని ఆయన తెలిపారు.చట్టాన్ని పక్కన పెట్టి "విలువైన భూములు" అనే పేరుతో పేదలను అక్కడి నుంచి వెళ్లగొట్టడం చట్ట ఉల్లంఘనతో సమానమని స్పష్టం చేశారు. 147, 148, 149 సర్వే నంబర్లలో ఉన్న భూముల్లో పేదలకు అక్కడికక్కడే పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.భూధాన భూముల్లో ఇళ్లు కోల్పోయిన పేదలను చీలదీసి, బెదిరించి నష్టం కలిగించేలా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారికి షెల్టర్ గా ప్రస్తుతం కేటాయించిన అంబేద్కర్ భవన్, టిటిడిసి భవనాలకు వాడుకొనే నీళ్ళు కూడా బంద్ చేశారు. అక్కడ వృద్ధులు, చంటి పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు నరకం అనుభవిస్తున్నారని అన్నారు. గుట్టలలో ఇళ్లు వేసుకుని నివసిస్తున్న వారు అంతా పేదలేనని, వారికి న్యాయం చేయాలని కోరారు. వారిని స్వంత గ్రామాలకు పంపాలని మండల రెవిన్యూ అధికారులతో వత్తిడి చేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.పునరావాస కేంద్రాల్లో తగిన మోలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఈ విషయంపై నైతిక బాధ్యత వహించాలని అన్నారు.భూధాన యజ్ఞం భూములను రెవెన్యూ శాఖ ఎలా స్వాధీనం చేసుకుంటుందని ప్రశ్నించారు. 147, 148, 149 సర్వే నెంబర్ల లోని ఈ భూధాన భూముల్లో ఈ పేదలకు నాటి చైర్మన్ రాజేందర్ రెడ్డి స్వయంగా పట్టాలు ఇచ్చానని చెప్పారని గుర్తుచేశారు.ఇళ్లు నిర్మించి ఇవ్వకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, బండి రమేష్, భూక్యా వీరభద్రం, మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# సమాజ చైతన్యానికి సాహిత్యం దోహదం

- ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు
- వైభవంగా "అక్షరాలతోవ" 8వ వార్షికోత్సవ వేడుకలు
- కథ, కవిత, వక్తృత్వ పోటీల విజేతలకు పురస్కారాల ప్రదానం

**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం :** సమాజ చైతన్యానికి సాహిత్యం దోహదం చేస్తుందని ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు పేర్కొన్నారు.,,అక్షరాలతోవ,, సాహితీ సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవం ఖమ్మం లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం ,,అక్షరాలతోవ,, నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత కథలు, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని, జూలూరుపాడు మండలం పాపకొల్లు ఉన్నత పాఠశాల విద్యార్థి గార్లపాటి కృష్ణ మనోహర్ రచించిన "ప్రకృతి సాయం,, కథల పుస్తకాన్ని మువ్వా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఎనిమిది ఏండ్లుగా అక్షరాలతోవ సాహితీసేవ చేయడం అభినందనీయమన్నారు. ఏటేటా పోటీలు నిర్వహిస్తూ కవులను, రచయితలను ప్రోత్సహిస్తున్న అక్షరాలతోవను అభినందిస్తున్నానన్నారు. విద్యార్థులలో సాహితీ బీజాలు నాటడం, వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించడం, బాల సాహిత్యం పట్ల అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్‌కున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. పోటీలు నిర్వహించడమే కాదు, విజేతలైన కవుల, రచయితల రచనలను ఏటేటా పుస్తకంగా వెలువరించడం గొప్ప విషయంగా భావిస్తున్నానన్నారు. సమాజ వికాసానికి అక్షరాలతోవ చేస్తున్న సాహితీ సేవకు సాహితీవేత్తలందరూ ప్రోత్సాహం అందించాలన్నారు. అనంతరం ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద మాట్లాడుతూ... కవిత్రయం చేస్తున్న సాహితీ సేవను అభినంస్తున్నానని, వారికి ప్రోత్సాహంగా తానెప్పుడూ ఉంటానని పేర్కొన్నారు. పరిశ సీతారత్నం ట్రస్టు వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సాహితీ సేవ చేస్తున్న నిర్వాహకులను అభినందిస్తున్నానన్నారు. మునుముందు కూడా వారికి తన ప్రోత్సాహం ఉంటుందన్నారు. ప్రముఖ కథా రచయిత మంత్రిప్రగడ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అక్షరాలతోవ ద్వారా ఎంతోమంది కవులు గుర్తింపు పొందారని, వారిలో తానొకరినని పేర్కొన్నారు. ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మి, బాల సాహితీవేత్త సయ్యద్ షఫీ, పొత్తూరి సీతారామారావు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ప్రసంగించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీల విజేతలైన ఎనుగంటి వేణుగోపాల్, పొత్తూరు సీతారామరాజు, డాక్టర్ జడ సుబ్బారావు, మంత్రిప్రగడ శ్రీనివాసరావు లకు అక్షరాలతోవ నగదు పురస్కారాన్ని అందించారు. ఆదివారం అక్షరాభిషేకం పేరుతో వారం వారం నిర్వహించిన కవితా పోటీల విజేతలను ఘనంగా సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా.. పలు పాఠశాలల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు. జిల్లాలో కళా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న కళాకారులు, గాయకులు మూసా, పాగి వెంకన్న, మొగిలి గుణకర్, కెవి చారి, నాగసాయి, మోదుగు గోవింద్, సదానందం, స్వప్నలకు మెమోంటో అందజేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ప్రముఖ కవులు దిలావర్, పోతగాని సత్యనారాయణ, కన్నెగంటి వెంకటయ్య, గద్దపాటి శ్రీనివాస్, ఐనాల సైదులు, ధరణికోట రమేష్, ఎం.వి రమణ, దేవయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోండ్రు బ్రహ్మం, రేళ్ళ శ్రీనివాస్, పెద్దోజు నరేష్, ఇబ్రహీం నిర్గుణ్, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపరితల ఖాళీల భర్తీ ప్రకటన విడుదల పట్ల హర్షం

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 01 :**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పరిధిలోని ఉపరితల విభాగంలో జనరల్ అసిస్టెంట్, ఎలక్ట్రీషియన్ ఖాళీలను గుర్తించి వాటిని కొండాపురం అండర్‌గ్రౌండ్ కార్మికులతో డిప్యూటేషన్ ప్రాతిపదికన భర్తీ చేయాలని స్థానిక యాజమాన్యం విడుదల చేసిన ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసి ఆసక్తి గల అండర్‌గ్రౌండ్ కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు ఈ నెల 2వ తేదీ వరకు గడువు ఇవ్వడం సానుకూల నిర్ణయమని ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు.అయన ఆదివారం పీవీ కాలనీలోని జయశంకర్ సార్ భవన్ టిబిజికెయస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఖాళీల భర్తీతో అండర్‌గ్రౌండ్ కార్మికులకు మెరుగైన ఆర్థిక ప్రయోజనాలు కలగడంతో పాటు ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల సాధనకు ఇది దోహదపడుతుందని అన్నారు.ఏరియాలో పెండింగ్‌లో ఉన్న సర్వే మజ్దూర్, డంప్ మెన్, ట్రిప్ మెన్, మ్యూచువల్ క్వార్టర్ కౌన్సిలింగ్‌లు, అండర్‌గ్రౌండ్ కార్మికులతో ఉపరితల ఖాళీల భర్తీ వంటి అనేక అంశాలపై టిబిజికెయస్ సంబంధిత అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందించగా యాజమాన్యం స్పందించి



పరిష్కార మార్గం చూపుతుందని ఆయన తెలిపారు. ఇందుకు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ కు, ఏరియా అధికార ప్రతినిధి రమేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.ఏరియాలో చైన్ మెన్, అసిస్టెంట్ చైన్ మెన్, చార్జర్ సేఫ్టీ ల్యాంపు తదితర పెండింగ్ ఖాళీలను కూడా త్వరితగతిన భర్తీ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వరరావు, సుద్దాల సంపత్ కుమార్, దిశెట్టి రమేష్, పి.కె. నాగరాజు, కమటం పరమేష్, బొద్దుల ప్రవీణ్ కుమార్, రాజ్ కుమార్, ఇజ్రాయిల్, మస్తాన్, సాంబార్ రాజశేఖర్, వినయ్ కుమార్ రమేష్ నాయక్, పద్దం శ్రీనివాస్, చిరుత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# మిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**- ఆరోగ్యమే మహాభాగ్యం**

**- ప్రముఖ వైద్యులు డాక్టర్ మోహన్ రావు**

**అశ్వాపురం, ప్రభాతవార్త,మార్చి 01:**
అశ్వాపురం మండలంలో మల్లెల మడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం భద్రాచలం లోని మిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ మోహన్ రావు సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమాల్లో ప్రముఖ వైద్యులు డాక్టర్ మోహన్ రావు,మల్లెలమడుగు సర్పంచ్ మచ్చ నరసింహారావు, మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి,మొండి కుంట ఉపసర్పంచ్ శివారెడ్డి,రిటైర్డ్ ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ కాసరబాద శ్రీనివాస్, గ్రామ పెద్దలు ఆవుల రవి రాగం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ ఉచిత మెగా క్యాంప్ ప్రారంభోపన్యాసం సందర్భంగా డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని,పేద ప్రజల ఆరోగ్య శ్రేయస్సు దృష్ట్యా ఈ ప్రాంతంలో ఉచితంగా హెల్త్ క్యాంపు ను నిర్వహిస్తున్నామని,ఇటువంటి హెల్త్ క్యాంపు లు భవిష్యత్ లో కూడా ప్రాంతాల వారిగా నిర్వహిస్తామని,




అన్ని వైద్య పరీక్షలు చేసి ప్రజలకు ఉచితంగా మందులను కూడా అందిస్తున్నామని వారు అన్నారు.అనంతరం వందలాదిగా ఈ ఉచిత వైద్య శిబిరానికి తరలివచ్చిన ప్రజలకు ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ వంటి పరీక్షలు చేసి వారికి తగువిధంగా సూచనలు అందించారు. సంబంధించిన వ్యాధులకు ఉచితంగా మందులను రోగులకు అందించారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మందికి పైగా ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు పొందారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మిమ్స్ మల్టీ స్పెషాలిటీ వైద్యులు,బాల నరసింహుడు, యూరాలజీ విభాగం డాక్టర్ చల్లా రాజేష్,న్యూరాలజీ విభాగం డాక్టర్ శ్రావ్య ఇతర విభాగాల వైద్యులు,ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరులకు అంకితం

**- ఎమ్ఆర్‌పిఎస్ జిల్లా నాయుకులు ఇసంపల్లి కృష్ణ మాదిగ**

**అశ్వాపురం, ప్రభాతవార్త,మార్చి01:**



అశ్వాపురం మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీలో ఆదివారం మాదిగల అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయుకులు ఇసంపల్లి కృష్ణ మాదిగ మాట్లాడుతూ,మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు అర్పిస్తూ ఈ విజయం మాదిగ అమరవీరులకు అంకితం అన్నారు.త్యాగాలు లేకుండా ఏ పోరాటం గమ్యాన్ని ముద్దాడలేదని,పోరాటాలు లేకుండా విజయం ఏనాడు దరి చేరలేదని,జాతి మీద చీకట్లు కమ్ముకున్నప్పుడు దండోరా అనే ఒక వేగుచుక్క మాదిగ వాడల్లో అగ్గి పుట్టించిందని,అది తరతరాల జాతిని చీకటి పారదోలుతూ జాతికి వెలుగులు తీసుకొచ్చిందనీ,ఈవెలుగులు సాధించడం కోసం నడిచిన పోరుబాటలో అనేకమంది బిడ్డలు అసువులు బాసారు.నాడు వారి అమరత్వం సాక్షి గా వర్గీకరణను సాధిస్తామని ప్రమాణం చేశామని,నేడు ఆ ప్రమాణం సాక్షి గా ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భంలో అమరుల ఆశయాలు నెరవేరాయన్నారు.ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన దండోరా ముద్దుబిడ్డల రుణం తీర్చుకోలేమన్నారు.ఈ కార్యక్రమంలో చుంచు రామ మూర్తి, గద్దల రామకృష్ణ, మిరియాల బాలకృష్ణ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు జోహార్లు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 01:**
మణుగూరు పట్టణంలోని బాపనుకుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకుఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన అమరులకు ఘనంగా నివాళులర్పించినట్లు తెలిపారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో అమరులైన వారి త్యాగాలు మరవలేనివి అని అయన కొనియాడారు. తొలుత ఎస్సీ వర్గీకరణ కోసం ఆసువులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పించారు.ఈకార్యక్రమంలో జిల్లా చిట్యాల రజిత



మాదిగ, సీనియర్ నాయకులు ఉసికెల కొండయ్య మాదిగ, చెక్కా రమేష్ మాదిగ, గంగపురి మోహన్ రావు, మాదిగ తేలే కృష్ణ మాదిగ, జింకల శీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మతాల ప్రజల ఐక్యతనే ముఖ్యం

**- ఇఫ్తార్ విందులో పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాత వార్త, మార్చి 01:**



అన్ని మతాల ప్రజలు ఐక్యంగా జీవించడం సమాజ అ బి వృ ద్ధి కి అవసరమని, అన్ని మతాల ప్రజల ఐక్యతనే ముఖ్యం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అయన ఆదివారం మణుగూరు పట్టణంలోని శేషగిరి నగర్ గ్రామం లోని జమామజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసం సహనం, సేవా భావం, దయ, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని అని అన్నారు. తొలుత ముస్లిమ్ సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.



# జర్నలిస్ట్ కప్ 2026 విజేతగా బిటిపీఎస్ జట్టు

**- రన్నర్స్‌గా నిలిచిన ఏడూళ్ల బయ్యారం పోలీస్ జట్టు**

**- బహుమతులు అందజేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి**

**పినపాక, ప్రభాతవార్త, మార్చి 01:**
పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఐదు రోజుల నుంచి ఎల్చిరెడ్డిపల్లి క్రికెట్ మైదానంలో నిర్వహించిన జర్నలిస్ట్ కప్ 2026 క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠభరితంగా ముగిసింది.ఫైనల్ మ్యాచ్‌లో బిటిపీఎస్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది.ప్రతిష్టాత్మక పోటీలో పోలీస్ జట్టు చివరి వరకు పోరాడి రన్నర్స్ గా నిలిచింది.మొదట బ్యాటింగ్ చేసిన బిటిపీఎస్ జట్టు నిర్ణీత 8 ఓవర్ల లో 82 పరుగుల భారీ స్కోరు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన బిటిపీఎస్ జట్టులో వెంకట్ 46 పరుగులు చేయగా,ఓపెనర్ గట్ల నవీన్ 26 పరుగులు చేయడంతో భారీ స్కోర్ చేసింది.లక్ష్య చేధనకు దిగిన పోలీస్ జట్టు ఆరంభంలోనే వికెట్లు కోల్పోయినా, మధ్యవరుస బ్యాట్స్‌మెన్లు పోరాటపటిమ చూపించారు.టోర్నమెంట్ ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి అతిదులతో కలిసి విజేతలైన బిటిపీఎస్ జట్టుకు ట్రోఫీ అందజేశారు.రన్నరప్‌గా నిలిచిన పోలీస్ జట్టుకి రన్నరప్ ట్రోఫిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత పన్నెండు సంవత్సరాలు గా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ టోర్నమెంట్ కి సహాయ సహకారాలు అందించిన ప్రజాప్రతినిధులు,అధికారులు, జర్నలిస్టులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడాపోటీలతో స్నేహభావాన్ని పెంపొందించడమే తమ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.జర్నలిస్టులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం టోర్నమెంట్ ప్రత్యేకత అని తెలిపారు.ఈ టోర్నమెంట్ లో ప్రధమ బహుమతిని మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోస్ట్ వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పగడాల సతీష్ రెడ్డి స్పాన్సర్ చేయగా, ద్వితీయ బహుమతిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టులు బూరా శంకర్,బిల్లా నాగేందర్, ముక్కు మహేష్ రెడ్డి, సనపా భరత్,కొంపెల్లి సంతోష్,బుయ్యవరపు భాస్కర్,గంగిరెడ్డి సతీష్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



# తండాల్లో రంగుల వేదం.. బంజారా సంస్కృతికి నీరాజనం!

- రేపే హోలికా దహనం - చెడుపై గెలిచిన ధర్మం
- రేపు లోకమంతా రంగుల కేళి!
- గోర్ మాతీ అస్తిత్వానికి ప్రతీక "హోలీ"..
- సేవాలాల్ మహరాజ్ సాక్షిగా మిన్నంటనున్న "బంజారా" నృత్యాలు!





ఇల్లందు, మార్చి 01, ప్రభాతవార్త:

వసంత కాలం రాకతో ప్రకృతి పులకించిపోతుంది. అంబరాన్ని తాకుతున్న డప్పు చప్పుళ్లు.. ఆకాశాన్ని తాకుతున్న రంగుల వెల్లువ.. ఇదీ నేడు తెలుగు రాష్ట్రాల్లోని గిరిజన తండాల్లో కనిపిస్తున్న దృశ్యం. హిందూ ధర్మంలో "హోలీ"కి ఎంత ప్రాధాన్యత ఉందో, అంతకంటే మిన్నగా బంజారా (గోర్) జాతి ప్రజలకు ఈ పండుగ ఒక జీవన వేదం. తమ ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశీస్సులతో తమ ఆచారాలను కాపాడుకుంటూ జరుపుకునే ఈ "గోర్ హోలీ" ఆధ్యాత్మికతకు, ఐక్యతకు పరాకాష్ట. హోలికా దహనం అధర్మంపై ధర్మ విజయం పురాణాల ప్రకారం, దుష్ట బుద్ధి కలిగిన హోలీక అనే రాక్షసి, విష్ణు భక్తుడైన ప్రహ్లాదుడిని అగ్నిలో ఆహుతి చేయాలని చూసింది. కానీ, భగవంతుని కృపతో హోలీక భస్మమై, ప్రహ్లాదుడు సురక్షి తంగా బయటపడ్డాడు. ఈ ఘట్టాన్ని స్మరిస్తూ నేడు హోలికా దహనం నిర్వహిస్తారు. మనలోని అహంకారాన్ని, అసూయ, దురాశను ఈ మంటల్లో వేసి, స్వచ్ఛమైన మనసుతో రేపటి రంగుల వేడుకకు సిద్ధమవ్వాలని ఈ పండుగ సందేశం. బంజారా హోలీ: అరుదైన.. అద్భుతమైన సంప్రదాయం! సాధారణ హోలీకి భిన్నంగా బంజారా తండాల్లో ఈ వేడుకలు ఎంతో ప్రత్యేకంగా సాగుతాయి. గిరిజన సోదరులకు ఈ పండుగలో ఉండే కొన్ని **ముఖ్య అంశాలు:**

**సేవాలాల్ మహరాజ్ పూజ:** తండా నాయక్, కర్భారీ, డావ్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహరాజ్, మేరామా భవానీలకు నైవేద్యాలు సమర్పించి పండుగను ప్రారంభిస్తారు. సంప్రదాయ వేషధారణ: అద్దాల పనితనంతో కూడిన రంగురంగుల ఖికాంచీపేట్యాఖి (దుస్తులు) ధరించి బంజారా మహిళలు దేవతల్లా మెరిసిపోతుంటారు.

**లంగీ నృత్యాల జోరు:** మహిళలందరూ కలిసి వలయాకారంలో తిరుగుతూ పాడే "లంగీ" పాటలు, నృత్యాలు ఆ సంస్కృతికి ప్రాణం పోస్తాయి.

**ధూమధామ్ డప్పులు:** పురుషులు "గేరా" నృత్యం చేస్తూ, డప్పుల దరువులతో గ్రామాన్ని ఊగిస్తారు. పెళ్లైన కొత్త జంటలకు, పిల్లలు పుట్టిన ఇళ్లకు వెళ్లి ఇచ్చే ఆశీర్వాదాలు (గోత్) ఎంతో ఆత్మీయంగా ఉంటాయి.

**కామదహనం:** ఇంద్రియాలపై విజయం శివుడు తన మూడో నేత్రంతో మన్మథుడిని దహనం చేసిన ఈ రోజు, మనిషి తనలోని అవాంఛిత కోరికలను నియంత్రించుకోవాలని గుర్తు చేస్తుంది. ఈ పవిత్ర అగ్ని సాక్షి గా తండాల్లోని యువతీ యువకులు తమ సంస్కృతిని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేస్తారు.

**సంస్కృతి రక్షణ:** గిరిజన యువతకు తమ పూర్వీకుల ఆచారాలను పరిచయం చేసే వేదికగా హోలీ.

**ప్రకృతి ఆరాధన:** ప్రకృతిని దైవంగా భావించే బంజారా ప్రజలు, సహజసిద్ధమైన రంగులతో జరుపుకునే వేడుక.

**సామాజిక ఐక్యత:** తండాల మధ్య వైషమ్యాలను తొలగించి, అందరూ ఒక్కటే అనే భావనను పెంచే పండుగ. "మా తండా సంస్కృతే మాకు ప్రాణం. సేవాలాల్ మహరాజ్ చూపిన బాటలో హోలీని భక్తితో, సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం మాఅదృష్టం అని డాక్టర్. గుగులోతు. మోతీలాల్ నాయక్ (ఎంబీబీఎస్ డిసిహెచ్) తెలిపారు.

## చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిల్లరకు ఘన సన్మానం

ఇల్లందు, మార్చి 1, ప్రభాతవార్త:





నూతనంగా ఎన్నికైన ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులు, వైస్ చైర్మన్ పెండేల రాజు, కాంగ్రెస్ నాయకుడు పెండేల హరికృష్ణ, వార్డు కౌన్సిల్లరను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ పర్రే శ్రీనివాస్ స్వర్ణలత దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధిలో నూతన పాలకవర్గం మార్క్ చూపించాలని పర శ్రీనివాస్ స్వర్ణలత దంపతులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవ రావు, కాంగ్రెస్ నాయకులు ఎల్ కృష్ణ, పందిళ్ల వెంకన్న, బట్టు నగేష్, ఖాజా గౌస్ మొహినుద్దీన్, వాంకుడోత్ వీరన్న, రేళ్ళ రవి, కంటే రాజు, చిలక సైదులు, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, నేలమర్రి నాగరాజు, కొండపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత సేవాలాల్ జయంతి వేడుక

- పాల్గొన్న హాథిరాం నాయక్

టేకులపల్లి మార్చి1 ప్రభాతవార్త :

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జీఎల్ఎస్ జెఎసి ఆధ్వర్యంలో ఎదురు గడ్డ లక్ష్మీ మ్రదేవిపల్లి మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 287 జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్ కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ నాయక్ జె ఎ సి ఛైర్మెన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, వైస్ ఛైర్మన్ హాథిరాం నాయక్, రమేష్ నాయక్ ప్రసాద్ నాయక్ డా. బిందు పల్లవి డా; వెంకన్న నాయక్ కార్పొరేటర్ స్వప్న నాయక్ ఉద్యోగ సంఘాల నాయకులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రేమ్చంద్ నాయక్ నాగేశ్వరరావు నాయక్ చందు నాయక్ భోగ్యా నాయక్ భోగ భండారు నైవేద్యం పెట్టడం సమర్పించారు



## భూ ధాన్ బాధితులకు ఆహారాన్ని అందించిన లిటిల్ కాజ్ సొసైటీ

అశ్వాపురం, ప్రభాతవార్త,మార్చి 01:


ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్ పునరావాస కేంద్రంలో వెలుగుమట్ల భూదాన్ బాధితులకు లిటిల్ కాజ్ సొసైటీ (ఎన్ జీ ఓ) ఆధ్వర్యంలో ఆహారాన్ని దాతలు మర్రి మల్లారెడ్డి , కొండా శ్రీనివాస్, దామేర ఆది నారాయణ లు మరికొందరు వారి మిత్రుల సహకారంతో ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 500 మంది బాధితులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయడం చేశామని, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన మరియు సహాయం అవసరమైన కుటుంబాలకు తక్షణ సహాయం అందించడం లిటిల్ కాజ్ సొసైటీ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ కాజ్ సొసైటీ (ఎన్ జీ ఓ) డైరెక్టర్ నిదానపల్లి ప్రసాద్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## తాండ్ర లక్ష్మీనారాయణకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నివాళి


ఇల్లందు, మార్చి 1, ప్రభాతవార్త:




సిపిఐ సీనియర్ నాయకుడు, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర లక్ష్మీనారాయణ శనివారం ఉదయం అనారోగ్యంతో ఉస్మానియా హాస్పిటల్ లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ లు ఆదివారం తాండ్ర లక్ష్మీనారాయణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, పట్టణ, మండల కార్యదర్శులు బాస శ్రీనివాసరావు, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఖాసిం, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, సిపిఐ నాయకులు గుగులోత్ కృష్ణ, మంచాల వెంకటేశ్వర్లు, ఆలం రాఘవేంద్రరావు, ఉడుత ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ నేత సుమంత్ చేయూత

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 1:



మండల పరిధిలోని గుండెపుడి గ్రామపంచాయతీ రామచంద్రాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పూనెం రుక్కమ్మ నిరుపేద ఆదివాసీ మహిళ ఇటీవల కొద్ది రోజుల క్రితం ఆకస్మికంగా కన్నుమూశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన గుండెపుడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరు సుమంత్ మరియు స్నేహితులు కలిసి పేద కుటుంబానికి ఆదివారం క్వింటా బియ్యం వితరణ చేసి చేయూతనిచ్చారు. పేద కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాళ్ళూరి వెంకటేశ్వరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కొమ్మినేని కృష్ణమూర్తి, కొమ్మినేని పాండురంగరావు, యండపల్లి చిట్టిబాబు, కాళ్ళూరి ప్రవీణ్, వాడె నర్సింహారావు, ముక్తి లక్షి మ్మ, ఇర్ప నగేష్, పూనెం నవీన్, భూక్యా తరుణ్, పూనెం సత్యాలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో నర్సరీల మాయాజాలం.!

**ఇష్టారీతిన వ్యవహరిస్తూ ఏజెన్సీ చట్టాలకు తూట్లు**

దమ్మపేట, మార్చి 1 ప్రభాతవార్త:

దమ్మపేట మండలంలో నర్సరీల మాయమాలం పెట్రేగిపోతుంది. పలు గ్రామాల్లోఇష్టారీతిన నర్సరీలను ఏర్పాటు చేస్తూ ఏజెన్సీ చట్టానికి తూట్లు పొడుస్తూలక్షలు గడిస్తున్నారు. దీంతో నిబంధనలు నీరు గారిపోతున్నాయి. ఏజెన్సీలో రక్షణ కవచాలుగా ఉండాల్సిన ఏజెన్సీ చట్టాలను కాలరాస్తూ నర్సరీ మాఫియా పెగ్రేటిపోతుంది. నర్సరీల ముసుగులో జరుగుతున్న వాణిజ్య దందా వెనుక అధికారుల అండదండలు పుష్కలంగా ఉందనే ఆరపణలు వినిపిస్తున్నాయి. అక్రమంగా ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుతూ ఇష్టారీతిన పుట్టగొడుడుల్లాపుట్టుకొస్తున్న నర్సరీలలో జరుగుతున్న అక్రమాలు గమనిస్తే నోరెళ్ళబెట్టాల్సిందే. శాస్త్రీయంగా నర్సరీ నడపాలంటే నాణ్యమైన మదర్‌బ్లాక్స్ ఉండాలి. కాని మ్మపేట మండలంలోని పలు మేజర్ నర్సరీలకు ఇవిలేవు. ఎక్కడో ఒక తోటలో కొమ్మలను, చెట్ల ముక్కలను తెచ్చి అంట్లు కడుతున్నట్లు ఆరోపణలు



వినిపిస్తున్నాయి. ఈ నాసిరకం మొక్కలు నాటిన ఐదేళ్ళ తర్వాత కాయలు కాయకపోతే రైతు పరిస్థితి ఏమిటనేది అర్థం కాని పరిస్థితి. ఏజెన్సీ భూముల్లో గిరిజనేతరులు అడుగు పెట్టకూడదన్న నిబంధనను తుంగలో తొక్కి బినామీల పేరుతో ఈ దందా నడిపిస్తున్నారు. నర్సరీ నియంత్రణ చట్టం అనుమతి లేని ప్రతీ మొక్క విక్రయం చట్ట విరుద్ధమే. అయినా వేల సంఖ్యలో మొక్కలు ఇతరరాష్ట్రాలకు తరలిపోతున్నాయి. పీసా చట్టం, గ్రామ సభ అనుమతి లేకుండాసాగుతున్న ఈ దందా గిరిజన స్వయం పాలనను వెక్కిరిస్తుంది. ఇవి కాక కొందరికి ఉపాధి కల్పిస్తున్న ముసుగులో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు చేస్తూ సొమ్ములు చేసుకోవడం, మొక్కలకు అవసరమైన వెదురును అక్రమంగా తరలించడం మండలంలో నిత్యం జరుగుతున్న తతంగం. మొక్కల పెంపకానికి ఏజెన్సీలో



గిరిజనుల భూముల్లో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలను చేస్తూ నర్సరీలకు ఉపయోగిస్తున్నారు. అమాయక గిరిజనుల పేరిట విద్యుత్ కనెక్షన్‌లు, స్తంబాలుఏర్పాటు చేసుకోవడంతో పాటు ఇతర సబ్సిడీలు కూడా పొందుతున్నారు. ఇంతజరుగుతున్నా సంబంధిత ఫారెస్ట్, మైనిగ్, ఉద్యాన శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమోతున్నాయి. గిరిజనేతరులు గిరిజనుల భూములను లీజులకు తీసుకొని గడువు ముగిసినప్పటికి లీజు సమయం పెంచుకుంటూ భూ యజమానులకు భూములు అప్పగించకుండా దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు కూడా మండలంలో పలు చోట్ల ఆరోపణలు తీవ్రంగావినిపిస్తున్నాయి. ఏజెన్సీలో గిరిజన చట్టాలను నీరుగారుస్తూ లక్షలు గడిస్తూ పెట్రేగిపోతున్న నర్సరీల దందాపై ఉన్నతాధికారులు ద ష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు

**నిధుల సమీకరణ కోసం అవసరమైతే ఎమ్మెల్యే, ఎంపి, మంత్రులను కలుస్తాం.. తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు వెల్లడి**

తల్లాడ,మార్చి 1, ప్రభాతవార్త

తల్లాడ మేజర్ పంచాయితీలో సైడ్ డ్రైన్ల కొరత తీవ్రంగా ఉందని గ్రామాభివృద్ధి కోసం అవసరమైతే ఎమ్మెల్యే, ఎంపి, మంత్రులను కూడా కలిసి నిధుల మంజూరుకు పాలకవర్గం కృషిచేస్తుందని తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు స్పష్టం చేశారు. నిధుల సమీకరణ విషయంలో ప్రతిపక్షంలో మీకు నిధులు వస్తాయని ప్రశ్నించగా ఆయన పై విధంగా స్పందించారు. ఎన్నికల వరకే పార్టీలని, ఎన్నికలు పూర్తయ్యాక వాటికి స్వస్తి పలికి అభివృద్ధిలో భాగస్వాములైనప్పుడే ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. ఆదివారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ గత పాలకవర్గాలు సీసీ రోడ్లపైనే ప్రధాన దృష్టి సారించారని సైడ్ డ్రైన్ల మంజూరుకు సాంకేతిక సమస్యలతో మంజూరు కాలేదని ప్రస్తుతం తల్లాడ పంచాయితీలో సైడ్ డ్రైన్లే ప్రధాన సమస్యగా ఉండటంతో మూడు చెరువులు ఉండగా భారీవర్షాలు కురిసినప్పుడు డ్రైన్లు లేకపోగా ఉన్న చోట్ల పూడిక తీయకపోవడం మరి కొన్నిచోట్ల ఎగువ నీరు దిగువకు వెళ్ళే పరిస్థితి లేకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. తాము గెలిచిన రెండు నెలల వ్యవధిలో తల్లాడ, నారాయణపురం గ్రామాల్లో ఉన్న డ్రైన్లలో పేరుకుపోయిన చెత్తా చెదారం తొలగించే కార్యక్రమానికి శ్రీకారం



చుట్టామన్నారు. కొన్ని చోట్ల సీసీ రోడ్ల కంటే డ్రైన్లు లోతుగా ఉన్నాయని వాటి వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని సైడ్ డ్రైన్ల నిర్మాణానికి ఇంజనీరింగ్ అధికారులతో అంచనాలు రూపొందించడం కోసం సిద్దమవుతున్నామని తెలిపారు.

**కుక్కల నిర్మూనలకు శ్రీకారం...**

వేసవిని ఎదుర్కొనేందుకు సిద్ధం...

తల్లాడలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కుక్కల నిర్మూలనకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇటీవల కుక్కల వలన ప్రజలు ఇబ్బందులు పడ్డ సంఘటనలను దృష్టిలో ఉంచుకుని పాలకవర్గం నిర్ణయం తీసుకుందన్నారు. అలాగే రాబోయే వేసవిని ఎదుర్కొనేందుకు బోరు సామాన్లను సిద్దం చేశామని, త్రాగునీటి ఎద్దడి నివారణ సవాల్‌గా మారిందన్నారు. సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు.

**వాటర్ ట్యాంక్ ఉన్నా నీళ్ళు రావు...**

నారాయణపురంలోని జింకల కాలనీ, మందుల కాలనీ పక్కనే వాటర్ ట్యాంక్ ఉన్నా అక్కడ వారికి నీరు సరఫరా అయ్యే పరిస్థితి లేకపోవడాన్ని గమనించి పైప్‌లైన్ ద్వారా నీళ్ళు సరఫరా చేసేందుకు పనులు ప్రారంభించడం



జరిగిందని సర్పంచ్ వెల్లడించారు. రెండు నెలల నుండి గ్రామంలో పనులను పర్యవేక్షించడం కోసం వెళ్ళగా గ్రామస్థులు నీళ్ళు రావడం లేదని దృష్టికి తీసుకురావడంతో పైప్‌లైన్‌ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయడం కోసం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.

కంప చెట్లు తొలగింపు...

ఎన్నో ఏళ్ళ నుండి తల్లాడ నుండి అన్నారుగూడెం వెళ్ళే రహదారి పక్కనే కంప చెట్లు పెరిగి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుండగా వాటిని తొలగించడం జరిగిందని సర్పంచ్ వెల్లడించారు. ఈ రహదారి గుండా నిత్యం వందల మంది ద్విచక్ర వాహనాలపై వెళ్తుంటారని ప్రజల సమస్యలు దృష్టిలో ఉంచుకుని వారికి ఇబ్బందులు కలగకుండా ఉండటం కోసం చెట్లను పూర్తిగా తొలగించడం జరిగిందని గుర్తు చేశారు.

**శిథిలావస్థకు చేరిని సీసీ రోడ్డు...**

తల్లాడ పట్టణంలోని పలు సీసీ రోడ్లు శిథిలావస్థకు చేరాయని సర్పంచ్ వెల్లడించారు. తల్లాడలోని మెయిన్ రోడ్డు నుంచి వెంకటేశ్వర ఆలయం నుండి పాత ఎంఆర్‌ఓ ఆఫీస్ రోడ్డు, శివాలయం రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయని అవసరమైతే ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు ఉపాధి కల్పిస్తూ సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేయడం జరిగిందని గుర్తు చేశారు.

## ఒలంపియాడ్‌లో మోక్షిత్ నాయక్ ప్రతిభ

తల్లాడ,మార్చి 1, ప్రభాతవార్త



మండల పరిధిలోని రంగంబంజర్‌కు చెందిన ధర్మసోత్ మోక్షిత్ నాయక్ ఇండియన్ బ్రిలియంట్ యాడ్ ఖమ్మంలో నిర్వహించిన పరీక్షల్లో 47 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. నాలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులుపరీక్షల్లో పాల్గొనగా 50 మార్కులకు 47 మార్కులు సాధించి నేషనల్ టాపర్‌గా అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్రకు చెందిన విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనగా మోక్షిత్ నాయక్ టాపర్‌గా నిలవడంతో రంగంబంజర్ గ్రామస్థులు తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

## వివాహ పత్రికను కేటీఆర్‌కు అందజేసిన కేతినేని

తల్లాడ,మార్చి 1, ప్రభాతవార్త



తన వివాహానికి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అంజనాపురం ఉప సర్పంచ్ కేతినేని చలపతిరావు తనయుడు సుదీప్ వివాహ పత్రికను అందజేశారు. తాను మొదటి నుండి బీఆర్ఎస్‌లో పనిచేస్తున్నానని తన వివాహానికి తప్పకుండా రావాలని కోరినట్లు తెలిపారు.

# అశ్వారావుపేట వార్త

## చెరువు పరిశీలన



దమ్మపేట రూరల్ మార్చి 1 ప్రభాతవార్త :

మండల పరిధిలోని జగ్గారం పంచాయతీలో వాడే దారప్ప చెరువుని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్థానిక రైతులతో కలిసి ఆదివారం పరిశీలించారు. స్థానిక రైతులు చెరువులో గుర్రపు డెక్క తొలగించవలసిందిగా ఎమ్మెల్యేను కోరారు. చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి అధికారులకు చెరువు మరమ్మతులకు అంచనా వేయాల్సిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంక జానకి రాముడు, కారం శ్రీరాములు, సోయం వెంకటేశ్వరరావు, వాడే తిరుపతిరావు, వసంతరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

## మేర (దర్జీ) సంఘం నూతన కమిటీ ఎన్నిక



దమ్మపేట రూరల్ మార్చి 1 ప్రభాతవార్త

:దమ్మపేట మండల మేర (దర్జీ) సంఘ అధ్యక్ష కార్యదర్శులుగా రావెల్లి అజయ్ కుమార్, గట్ల నాగరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అంకంపాలెం గండి ముత్యాలమ్మ ఆలయం వద్ద సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాత పాలకవర్గ సమయం ముగియడంతో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రావిల్లి అజయ్ కుమార్, కార్యదర్శిగా గట్ల నాగరాజు, కోశాధికారిగా మేడిది శ్రీను, ఉపాధ్యక్షులుగా గట్ల వెంకన్న, గౌరవ అధ్యక్షులుగా నిమ్మల వెంకటేశ్వరరావు, గట్ల సర్వేశ్వరరావు ,మేడిది వెంకటరత్నం ఎన్నికయ్యారు, ప్రచార కార్యదర్శిగా వాన రాశి తాతారావు, కార్యవర్గ సభ్యులుగా రాఘవులు, తాతారావు, వెంకన్న, గట్ల రాంబాబు నూతన కమిటీలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు సభ్యులకు అభినందనలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గట్ల వెంకటేశ్వరరావు, గవరయ్య, కోటేశ్వరరావు, దీకొండ నరసింహారావు,గట్ల కుమార్, సతీష్, రావెల్లి సురేష్, రమేష్,రాఘవులు, వెంకట కుమార్, ేసాయి, రాజారావు పాల్గొన్నారు.

## పోడుభూముల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

అశ్వారావుపేట రూరల్, మార్చి 1 ప్రభాతవార్త:

మండలంలోని ఉడుముల బండ, రాళ్లవాగు మద్యగుంపు గ్రామాల ఆదివాసి గిరిజనులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యపై స్థానిక ఎమ్మెల్యే జారి ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. గత 30 సంవత్సరాలుగాచేసుకుంటున్నా ఆదివాసీలను భూముల నుండి గెంటివేసే ప్రయత్నాలను విరమింప చేయాలని, మా జీవితాలను ఆగం కాకుండా కాపాడాలని గిరిజనులు ఎమ్మెల్యేని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకు వచ్చిన భయం ఏమీ లేదని నేను పై అధికారులతో మాట్లాడి మీకు తగిన న్యాయం చేస్తానని ప్రజలకుహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైను భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోకినెపల్లిప్రభాకర్, అమర్లపూడి రాము, పి వై ఎల్ మండల కార్యదర్శి కుంజ అర్జున్ రావు స్థానిక నాయకులు కనితి మల్లేష్, కణితి సీతారాములు, భీమయ్య, వీరయ్య, నరేష్, ఆడమయ్య, నందా తదితరులు పాల్గొన్నారు.




# రైతు పండించిన పంట రైతుకే !

## ప్రాజెక్టు పనులను అడ్డుకోవద్దు

## రైతులకు న్యాయం చేయాలి

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి మార్చి 1 ప్రభాతవార్త

సీతారామ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులు తాము పండించిన సుబాబుల్ పంటను రైతులకే వర్తించే లా ప్రయత్నిస్తానని ప్రాజెక్టు పనులను అడ్డుకోవద్దని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం చీమలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోసీతారామ ప్రాజెక్ట్ భూముల్లో సుబాబుల్ పంటను రైతులే కొట్టుకుంటామని తెలుపుతూ చీమలపాడు సర్పంచ్ మాలోత్ లలిత భావుసింగ్. ఆదివారం వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. రైతులు పండించిన పంటను రైతులే కొట్టుకునే విధంగా అధికారులను ఆదేశించాలని రైతులతో కలిసి తమ ఆవేదనను తెలియజేశారు, ఎమ్మెల్యే స్పందించి ఇరిగేషన్



అధికారులను పిలిపించి సమస్య తెలుసుకొని కలెక్టర్ తో సంప్రదించి సమస్యను పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. అలాగే సామరస్యంగా కాల్వపనులు అడ్డుకోకుండా రైతులు కూడా సహకరించాలని రైతులకు సూచించారు. .రైతులు ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పంటను రైతులే తీసుకునే విధంగా రైతుల పక్షాన నిలబడి రైతులకు సహాయం చేయాలని అధికారులకు సూచించారు. రైతు లేనిదే మనము లేమని సుబాబులు పంటను డబ్బుల కోణంలో కాకుండా రైతులు పండించే పంట కోణంలో చూడాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో ఇరిగేషన్ అధికారులు మేము డబ్బులు ఇచ్చాము సుబాబులను మేమే నరుకుంటామని అధికారులు చెపుతున్నట్లు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాస్తవానికి నష్టపరిహారం కింద ఇచ్చిన ..1,38,000 నామమాత్రమే,ఇది పెట్టుబడికి మాత్రమే సరిపోయిందన్నారు. సుబాబులు పంట దీర్ఘకాలిక పంట, దీని విలువ ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఒక ఎకరానికి రెండు లక్షల వరకు ఆదాయం వస్తుంది అని రైతులు వివరించారు. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానే ఇరువర్గాలతో మాట్లాడి రైతులకు హామీ ఇవ్వడం జరిగింది.రైతులే నేరుగా సుబాబులు పంట కొట్టుకునే విధంగా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బచ్చలి వెంకటేశ్వర్లు, మాలోత్ స్వామి ,గుజ్జర్లపూడి సైదులు, పాటి రాంబాబు, పాటి రామయ్య ,గుజ్జర్లపూడి జాను, పాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణానికి ముస్తాబవుతున్న వెంకటేశ్వర ఆలయం

కారేపల్లి మార్చి 1ప్రభాతవార్త



మండల కేంద్రమైన కారేపల్లి సంత ఆలయ ప్రాంగణంలో 400 సంవత్సరాల క్రితం కొలువైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కళ్యాణ మహోత్సవానికి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. పలువురి దాతల సహకారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసరాలు మట్టి పోయించడంతోపాటు భూమిని చదును చేశారు. భక్తులకు మంచినీటి సౌకర్యంతో పాటు లైటింగ్ తో నేమ్ బోర్డు ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం హోలీ పండుగ రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ప్రస్తుత సంవత్సరంలో హోలీ పండుగ రోజే చంద్ర గ్రహణం ఏర్పడుతున్నందున ముందుగానే స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించేందుకు చేసామని దేవాదాయ శాఖ కార్యనిర్వహణ శాఖ అధికారి కొండ కింది వేణుగోపాలచార్యులు తెలిపారు. ఉదయం ఐదున్నర గంటలకు స్వామివారి సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై పంచామృతాలతో అభిషేకం స్వామి వారి అలంకరణ జరుగుతుంది ఉదయం 9 గంటల 45 నిమిషాలకు వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం కార్యక్రమం నిర్వహించనున్నారు.. సాయంకాలం స్వామి వారి ఊరేగింపు గ్రామపుర వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. కళ్యాణ ఏర్పాట్లు సజావుగా నిర్వహించేందుకు వీలుగా ఈవో ఆదేశాల మేరకు జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్ పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు.

## సిపిఎం సభ్యురాలు దూదిపాళ్ల సరోజినమ్మ అనారోగ్యంతో మృతి

### భౌతిక కాయంపై సిపిఎం జెండాను కప్పి

### నివాళులర్పించిన సిపిఎం నాయకులు

వైరా రూరల్ మార్చి 1 ప్రభాతవార్త

వైరా మండలం లింగన్నపాలెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సభ్యురాలు కామ్రేడ్ దూదిపాళ్ల సరోజినమ్మ ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన దూదిపాళ్ల సరోజనమ్మ భౌతికాయంపై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, మరియు మాజీ ఎంపీటీసీ షేక్ జానిమియా సరోజినమ్మ భౌతికాయంపై సిపిఎం జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. దూదిపాళ్ల సరోజినమ్మ భర్త దివంగత దూదిపాళ్ల వెంకటేశ్వరరావు జీవితాంతం వరకు పార్టీ సభ్యునిగా కొనసాగారు. పార్టీలో క్రమశిక్షణ గల నాయకునిగా పనిచేశారు. భర్త మరణాంతరం కూడా దూదిపాళ్ల సరోజనమ్మ పార్టీలో సభ్యురాలుగా ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బొంతు రాంబాబు, బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సరోజనమ్మ ఆమె భర్త వెంకటేశ్వరరావు సిపిఎం పార్టీలో క్రియాశీలంగా పని చేశారని వారిద్దరూ అనారోగ్యంతో మృతి చెందడం కుటుంబానికి పార్టీకి తీరని లోటని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకు పోవడమే వారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఆమెకు నివాళులర్పించిన వారిలో సిపిఎం వైరా డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, సిపిఎం గ్రామ కార్యదర్శి బాణాల కృష్ణమాచారి, సిపిఎం సీనియర్ నాయకులు దూదిపాళ్ల నరసింహారావు, షేక్ ఉద్దాండ్ సాహెబ్ , దూదిపాళ్ళ రాజా, తోటకూర విజయలక్ష్మి , తోటకూర గోపాలరావు, దూదిపాల ప్రసాద్ తదితరులు ఉన్నారు



## గ్రామాలలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు

### ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఏన్కూరు, మార్చి 01, ప్రభాతవార్త :



గ్రామాల్లో నిరుపేదలకు వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించి..ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని సిపిఎం పార్టీకా ర్యాలయంలో మండల కమిటీ సమావేశాను షేక్ జానీ అధ్యక్షతన జరిగింది.ఈ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు హాజరై మాట్లాడుతూ..గ్రామాల్లో ఇంకా ఎన్నో ని రుపేద కుటుంబాలకు సొంత ఇంటి స్థలం లేకపోవడం దురదృష్టకర మని ఆయన అన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇండ్ల స్థలాలు లేని పే దలను గుర్తించి..వారికి స్థలాలు కేటాయించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయాలని ఆయన కోరారు.బడ్జెట్లో గ్రామీణాభివృద్ధి..గిరిజ న ప్రాంతాల అభివృద్ధి మరియు గృహ నిర్మాణానికి తగ్గించిన నిధులను పెం చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే సీతారామ ప్రాజెక్ట్ సా గునీటి కాల్వ పనులకు తక్షణమే నిధులు కేటాయించి పనులు పూర్తి చేసి ఖ మ్మం జిల్లాకు సాగునీరు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభ ద్రం,మండల కార్యదర్శి దోంతబోయిన నాగేశ్వరావు,బానోతు బాలాజీ,గుండా సత్యనా రాయణ రెడ్డి,గుడ్ల వెంకటేశ్వర్లు,ఏర్పుల రాములు,ఇట్టికాల లెనిన్, భూక్యా లచ్చు నాయక్,సాయి కుమార్,బానోతు అమల,రామచంద్రయ్య,గు ర్ల వెంకటేశ్వర్లు,బుచ్చాల వెంకటేశ్వర్లు,ఇంజం వేణు,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్కు జరిమానా విధించిన అటవీశాఖ

కారేపల్లి మార్చి 1 ప్రభాతవార్త



సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామ సమీపంలో గోడౌన్ నిర్మాణానికి పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ అటవీ శాఖ భూమి హద్దులు దాటి తవ్వకాలు చేస్తున్న క్రమంలో మట్టితో లోడులో ఉన్న టిప్పర్ను స్వాధీనం చేసుకొని ఘటనలో కాంట్రాక్టర్కు 21107 రూపాయలు జరిమానా విధించినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఏపీ ప్రా డైటీస్ తెలిపారు. కారేపల్లి ఫారెస్ట్ కార్యాలయంలో ఆదివారం మాట్లాడుతూ ప్రభుత్వం గోడౌన్ నిర్మాణానికి పది ఎకరాల భూమిని గుట్ట కింద గుంపు గ్రామ సమీపంలో కేటాయించారన్నారు.అయితే సంబంధిత కాంట్రాక్టర్ ఆ భూమి నందు నిర్మాణ పనులు చే పడుతూ అటవీ భూమికి సంబంధించిన హద్దుల్లో సుమారు నాలుగు మీటర్ల దాటి మట్టి త్రవ్వకాలు చేపట్టిన క్రమంలో ఫిబ్రవరి 24 వ తేదీన అటవీ సిబ్బంది లోడుతో ఉన్న టిప్పర్ను స్వాధీనం చేసుకొని స్థానిక కారేపల్లి పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చినట్లు తెలిపారు. అటవీ భూముల్లో ఎవరైనా మట్టి త్రవ్వకాలు కొనసాగిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కొత్తపల్లి కృష్ణారావుకు పురస్కారం

కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త :



భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడు కలలో భాగంగా దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మండదపు ప్రభాకర రెడ్డి, అప్పాల ప్రసా ద్,కీసర జైపాల్ రెడ్డి అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవ కమిటీ గా ఏర్పడి 100 మంది కవులతో కవితా సంక లనం ప్రచురించారు.ఆదివారం భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంక య్య నాయుడు చేతుల మీదుగా ఖమ్మం లోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఆవిష్కరించ డం జరిగింది.ఈ కవితా నీరాజనంలో కామేపల్లి పీహెచ్ సి లో ఫార్మసీ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న కవి,రచయిత, మిమిక్రీ కళా కారుడు అయిన కొత్తపల్లి కృష్ణారావు కవితా పురస్కారం ను ప్రము ఖ కవి, విమర్శకుడు కొసిరెడ్డి వెంకటరెడ్డి, అప్పాల ప్రసాద్ చేతుల మీదుగా అందు కోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు కొత్తపల్లి కృష్ణారావును సత్కరించారు.

## మండలంలో యథావిధిగా మట్టి తరలిస్తున్న బట్టీ యజమానులు



**కూసుమంచి, మార్చి 1 (ప్రభాతవార్త) :**

మండలంలోని తురగగూడెం రోడ్డుపక్కన, కూసుమంచిలో, జుజ్జులరావుపేట గ్రామంలో, గట్టుసింగారం పరిధిలో నిర్వహించబడుతున్న ఇటుక బట్టీల నిర్వాహకులు గత వారం రోజులుగా పలు వార్తాపత్రికలలో వరుస కథనాలు వెలువడి, జిల్లా కలెక్టర్ స్థాయిలో మండల అధికారులకు మొట్టికాయలు పడినా బట్టీ నిర్వాహకులపై నోటీసులు ఇచ్చినారే తప్ప అక్కడ పనులు జరగకుండా ఆపలేకపోయారు. అంటే జిల్లా అధికారుల మాట కూడా పెడచెవిన పెడుతున్నారంటే మండల అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారో అంతుచిక్కడంలేదు.


ఒక్క పరిమిషన్ కూడా లేదంటే ఆశ్చర్యమే..

.సదరు బట్టీ నిర్వాహకులు సుమారు 10సంవత్సరాలుగా యథేచ్ఛగా ప్రధానరహదారి పక్కనే లక్షలరూపాయల వ్యాపారం అక్రమంగా చేస్తుంటే కనీసం పట్టించుకోలేదంటే మండల వాసులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. పది సంవత్సరాలుగా ఇటుక బట్టీల కింద లీజు(కౌలు) కింద ఉన్న భూముల కు వ్యవసాయేతర భూమిగా అనుమతి తీసుకోవాలి. రెవెన్యూ యంత్రాంగం మొట్టమొదటి చేయాల్సిన పని ఇంతవరకు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏంటనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. వ్యవసాయ భూములలో ఉన్న బోర్లు, బావులనుంచి నీరు ఇష్టారాజ్యంగా ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ వినియోగ విద్యుత్ మోటార్లతో వాడుతుంటే సంభదిత విద్యుత్ శాఖ అధికారులు కన్నెత్తి చూడకుండా మామూళ్ల మత్తులో జోగుతున్నట్లు స్పష్టమవుతుంది. గుట్టలుగుట్టలుగా నల్లరేగడి మట్టి కళ్లెదుటే కనిపిస్తున్నా సంబంధిత మైనింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ మట్టి ఎక్కడిది..? ఇక్కడకు ఎలా తరలించారు..? ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించిన ధ్రువపత్రాలు అడిగిన నాథుడే లేదు.

**యంత్రాలు, పరికరాలు స్వాధీనం చేసుకోవాలి.**

మండలంలో నిర్వహించుతున్న బట్టీలలో ఏ ఒక్క బట్టీకి ప్రభుత్వంనుంచి ఉండాల్సిన అనుమతి పత్రాలు లేవు అనేది బహిరంగ సత్యం. అయినా అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకునే సరికి మనల్ని ఏమీ చేయలేరు.. నోటీసులిస్తూనే ఉంటారు. మేము తీసుకుంటూనే ఉంటాం. మా వ్యాపారాన్ని అడ్డుకునేది ఎవరు..? అంటూ బట్టీ నిర్వాహకులు మండలకేంద్రంలోని హోటళ్లు, కూడళ్లవద్ద బహిరంగంగా అనేస్థాయికి వచ్చారంటే అధికారుల అలసత్వాన్ని ఆసరా చేసుకున్నట్టే ననే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు వెంటనే బట్టీలలో అనుమతి పత్రాలు పొందేవరకు యంత్రాలను, పరికరాలను సీజ్ చేసి తమ ఆధీనంలో ఉంచుకుంటేనే ప్రభుత్వానికి రావల్సిన ఆదాయం చెల్లించి వారు అనుమతులు పొందేందుకు అవకాశం ఉంది తప్ప, నోటీసులకు వారు లొంగరేది బహిరంగ చర్చ. కావున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారుల అలసత్వంపై చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**అశ్వారావుపేట రూరల్, మార్చి 1 ప్రభాతవార్త:**

బిఆరఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం మండలంలో పర్యటించారు. మండలంలోని గంగారం గ్రామానికి చెందిన అల్లూరి నవీన్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడగా ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. పట్టణంలో బిఆరఎస్ నాయకులు సోమాని రమేష్ మేనళ్లుడు హేమంత్ వివాహం ఇటీవల జరగ్గా వారి నివాసానికి వెళ్ళి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కోటగిరి కిషోర్ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. బిఆరఎస్ కార్యకర్త నార్లపాటి ప్రదీప్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడగా ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆరఎస్ నాయకులు వెంకన్నబాబు, సీతారామస్వామి, వగ్గెల పూజ, జల్లిపల్లి శ్రీరామమూర్తి, యుఎస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

,,

## 3వ తేదీన శ్రీ వేంకటేశ్వర దేవాలయం మూసివే త

**నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:**

ఈ నెల 3వ తేదీన చంద్రగ్రహణం సందర్భంగా నేలకొండపల్లి లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం నందు ఉదయం 9 గంటలకు నిత్య నివేదనలు ముగించిన అనంతరం ఆలయం మూసి వేయబడుతుందని ఆదేవాలయ కార్యనిర్వహణ అధికారి కే. శ్రీకాంత్, ఆలయ అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు ఆదివారం విలేకరులకు తెలిపారు. అలాగే, 4వ తేదీ ఉదయం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాల అనంతరం తిరిగి యధావిధిగా ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయని వారు చెప్పారు.

## మాదిగ అమరవీరుల దినోత్సవం

**నేలకొండపల్లి, మార్చ్1 ప్రభాతవార్త:**



నేలకొండపల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట ఉద్యమంలో అమరులైన మాదిగ పోరాట వీరులకు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ, రాష్ట్ర, జిల్లా మండల నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, పగిడికత్తుల వీదయ్య మాదిగ, తోళ్ల సురేష్ మాదిగ, నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాదాసు వెంకన్న మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్, కెవిపిఎస్ పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల భూభాదితులపై లాఠీచార్జి అమానుషం

**. తిరుమలాయపాలెం,మార్చి 01(ప్రభాత వార్త)**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అంటూ పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని గౌడ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ అన్నారు. ఖమ్మంలో వెలుగుమంట్ల భూముల్లో ఇండ్లు కోల్పోయిన పేద ప్రజల పక్షాన ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, ఖమ్మం వెలుగుమట్ల భూదన్ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్న పేదల ఇండ్లను కూల్చేసి వారికి ఈ ప్రభుత్వం తీవ్ర కడుపుకోతను మిగిల్చిందన్నారు. కనీసం ఏటువంటి నోటీసులు వారికి జారీ చేయకుండా అక్రమంగా వారి ఇండ్లను కూల్చి నిరాశ్రయులైన బాధితులపై పోలీసులు వచ్చే లాఠీచార్జి చేయించడం అమానుషమని అన్నారు. అలాగే బాధిత కుటుంబాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉన్నారని,వారు చదువుకునే పుస్తకాలను తీసుకునే సమయం కూడా విద్యార్థులకు ఇవ్వలేదన్నారు. అందుచేత వారు పరీక్షలు కూడా రాయలేకపోయారన్నారు. పరీక్ష రాయని విద్యార్థులను పాస్ చేయించి పై చదువులకు అర్హత పొందే విధంగా ప్రభుత్వ పెద్దలు, జిల్లా మంత్రులు ఆదేశాలు ఇవ్వాలని బాలకృష్ణ అన్నారు. తక్షణమే ఇండ్లు కోల్పోయిన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉరేసుకుని మహిళ బలవన్మరణం

**కూసుమంచి, మార్చి 1 (ప్రభాతవార్త) :**

కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని భగత్ వీడు తండా గ్రామపంచాయతీలో ఆదివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఎస్సై నాగరాజు తెలిపినప్రకారం కూసుమంచి మండలంలోని భగత్ వీడు తంగా గ్రామానికి చెందిన భూక్యా పార్వతి గ్రామంలోని తన ఇంట్లో ఉదయం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక సమాచారం కుటుంబంలో కలహాలు, భర్త మద్యం సేవించడం వంటి కారణాలతో మనస్తాపానికి గురైన పార్వతి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఘటనపై పార్వతి కుమారుడు భూక్యా వినేష్ ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసిదర్యాప్తుచేపడుతున్నట్లు తెలిపారు.

## వెంకయ్య నాయుడును కలిసిన లక్ష్మీనారాయణ

**తల్లాడ,మార్చి 1, ప్రభాతవార్త**



మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడును ప్రముఖ వ్యాపారి పాశంగుల పాటి లక్ష్మీనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరీష్ కలిసి అభినందనలు తెలిపారు. ఖమ్మంలో ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వెంకయ్య నాయుడును లక్ష్మీనారాయణ కలిసి గతంలో బిజేపిలో కలిసి పనిచేసిన స్మృతులను గుర్తు చేశారు.




## కోతుల సమస్యకు పరిష్కారం

**నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:**



ఎట్టకేలకు సూర్దేపల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల సమస్యకు పరిష్కారం లభించింది. గత 15 ఏళ్లుగా కోతులతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు ప్రస్తుత గ్రామ సర్పంచ్ గరిడేపల్లి సుజాత కోతులను పట్టించి సమస్యకు పరిష్కారం చూపారు. సుర్దేపల్లి గ్రామంలో కోతుల వలన మొక్కజొన్న, చెరుకు ఇతర పంటలను ధ్వంసం చేయటం ఇళ్లలో మామిడి చెట్లతో పాటు ఇతర తినే పండ్లును తెంపి వేయటం, ఇళ్లలో చొరబడి అన్నం కోసం ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి. ప్రజల ఇబ్బందులను గమనించిన గ్రామ సర్పంచ్ గరిడేపల్లి సుజాత ఆదివారం కోతుల ను పట్టించారు. ఏపీ లోని తిరుపతి నగరంకు చెందిన కోతుల పట్టే ప్రత్యేక బృందం గ్రామంలో కోతుల వేటను సాగించారు. ప్రత్యేకంగా చేయించిన బోనులో కోతుల ను పట్టారు. మొత్తం 200 కోతులను పట్టించి ఇల్లందు అటవీ ప్రాంతంకు తరలించారు. గ్రామంలో కోతుల సమస్య లేకుండా పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు 15 ఏళ్ల పడుతున్న ఇబ్బందిని పరిష్కారం చేసిన గ్రామ సర్పంచ్ గరిడేపల్లి సుజాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి రామారావు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లండి

**నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:**



కేంద్ర బిజెపి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను బిజెపి శ్రేణులు ప్రజలల్లోకి తీసుకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచం దరరావు వెల్లడిం చారు. జిల్లా పర్యటన కు వచ్చి న ఆయన్ను మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల కలిశారు. రామచందం రావుకు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సభ్యత్వ నమోదు లో మండలం ముందుండటంతో మండల కమిటిని రామచందరరావు అభినందించారు. బిజెపి పార్టీని గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పై ప్రతీ ఇంటికి వెళ్లి వివరించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు భువనాసి భువనాసి దుర్గారావు, మల్లేబోయిన గోవిందరావు, కందరబోయిన గోపి, మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, మూడు రమేష్, తొగాటి నాగచారీ, తంగెళ్ల సతీష్, అల్లు కృష్ణారావు, తేజావత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిభిరం విజయవంతం

**నేలకొండపల్లి మార్చి 1 ప్రభాతవార్త:**

సదాశివపురం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల నందు ఆదివారం భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఖమ్మంకు చెందిన సంకల్ప స్వచ్ఛంద ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన రక్తదానం శిభిరం విజయవంతం అయింది. ఈ శిభిరంలో గ్రామానికి చెందిన 40 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి క్యాంప్ చైర్మన్ గా మచ్చ రఘుపతిరావు, వైస్ చైర్మన్ గా వెల్లంపల్లి శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ చైర్మన్ పచ్చ తిరుపతయ్య, ఉపాధ్యక్షుడు తెలగొర్ల లింగస్వామి, కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండ రవీంద్రబాబు, సదాశివపురం గ్రామ సర్పంచ్ పాలపాటి సురేష్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సభ్యులు గెల్లా జగన్ మోహన్ రావు, యలమద్ది లెనిన్, ఏటుకూరి వెంకటరామారావు, పొన్నగాని శ్రీనివాసరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, వల్లచెట్ల భాస్కరరావు, కోడూరు వెంకటాచారి, షేక్. ఖాసిం సాహెబ్, మచ్చ రేణుక, బండారుపల్లి నాగేశ్వరరావు, రేలా నరసింహారెడ్డి, కొత్త వేణుబాబు, దేవరశెట్టి లక్ష్మణరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం వీక్షించడానికి సీఎం భద్రాచలం వస్తారు

**శ్రీరామనవమి ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదు**

**పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి**

**భక్తుల రాకకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేపట్టాలి**

**ఎటువంటి అపశృతులు జరగకుండా ప్రణాళికలు రూపొందించాలి**

**వ్యాపారులు అధిక వసూళ్ళు చేయకుండా సబ్‌కలెక్టర్ బాధ్యత తీసుకోవాలి**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి అంగరంగ వైభవంగా కళ్యాణం మరియు పట్టాభిషేకం జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు ఆదేశించారు. ఆదివారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముల వారి కళ్యాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి మరియు ఇతర వివిఐపీలు తప్పనిసరిగా వీక్షించడానికి వస్తున్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో వారికి అప్పగించిన బాధ్యతలే కాకుండా తోటి అధికారుల బాధ్యతలు కూడా తీసుకొని వివిఐపీలకు, వీఐపీలకు,రామ భక్తులకు గాని, ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి అందరూ తనివి తీర కళ్యాణం తిలకించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈ నెల 27 వ తేదీన స్వామివారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే 28 తేదీన జరిగే మహా పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి టికెట్లు అందుబాటులో ఉంచాలని, స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ




ప్రధాన ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డు మరియు పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. కళ్యాణం తిలకించడానికి మండపాన్ని 26 సెక్టార్లుగా ఏర్పాటు చేసినందున ప్రతి సెక్టార్కు ప్రత్యేక అధికారులను నియమించాలని, భక్తులకు మంచినీరు, మజ్జిగ పాకెట్లు, వివిపి సెక్టర్ మొదలుకొని భక్తులకు మంచినీళ్ల టాప్స్ ఏర్పాటు చేయాలని మరియు పార్కింగ్ ప్రదేశాలతో పాటు ఏడు చోట్ల మరియు భద్రాచలం పట్టణంలో డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, కరకట్ట ప్రదేశం నుండి కళ్యాణం జరుగు స్టేడియం, భద్రాచలం పట్టణం, దేవాలయం పరిసరాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా అన్ని చోట్ల గ్రామపంచాయతీ లేబర్ ను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 80 కౌంటర్లు, లడ్డూలు సరఫరాకు 20 కౌంటర్లు, ప్రతిరోజు లక్షన్నర లడ్లు, భక్తులకు అందించేలా చర్యలు తీసుకావాలని, ఈ సంవత్సరం భక్తులకు తలంబ్రాలు ప్రసాదాలు కొరత లేకుండా చూడాలని అన్నారు. గ్రామపంచాయతీ సహకారంతో రోడ్డు శుభ్రంగా ఉండేలా చూసుకొని ములుగు రోడ్డు నుండి భద్రాచలయానికి వచ్చే అన్ని అప్రోచ్ రోడ్లకు ప్యాచ్ వర్క్ చేయించాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. కళ్యాణము మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాలని, సారపాక నుండి భద్రాచలం పట్టణంలో పూర్తిస్థాయిలో విద్యుత్ వెలుగులు వెదజల్లేలా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు చూసుకోవాలని, అవసరమైతే 500 కెపాసిటీ గల కెవి టు జనరేటర్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, రిస్క్ బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని, స్త్రీలు బట్టలు మార్చుకునే షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పర్ణశాలలో కూడా భద్రాచలంలో చేసిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి ఆదేశించారు. టిఎస్ఆర్టిసి ద్వారా భక్తులకు ఉదయం నుంచే కళ్యాణమండపం వచ్చే విధంగా బస్సులు నడిపించాలని అన్నారు. కళ్యాణము పట్టాభిషేకం అయిపోయే వరకు భద్రాచలంతో పాటు సారపాక ఏటపాకలలో ఉన్న బార్ షాపులు అన్ని మూయించాలని, భద్రాచలం కు వచ్చే ప్రతి వాహనమును క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్సైజ్ శాఖ వారికి ఆదేశించారు. భద్రాచలం వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం అన్ని రూట్లలలో బస్సులు తిరిగేలా చూడాలని అలాగే లాడ్జిల యజమానులు భక్తుల నుండి అధిక చార్జీ వసూలు చేయకుండా సంబంధిత సబ్ కలెక్టర్ ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు. పోలీస్ శాఖ వారు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అన్నారు. భద్రాచలంకు వచ్చే భక్తులకు స్వచ్ఛంద సంస్థలు మరియు పలు రకాల దాతలు ముందుకు వచ్చి భోజన సౌకర్యాలు కల్పిస్తారని తప్పనిసరిగా సంబంధిత ఫుడ్ ఇన్స్పెక్టర్లు హోటల్లో కానీ రోడ్ల పైన గాని దొరికే తినుబండారాలు నాసిరకంగా ఉండకుండా చూడవలసిన బాధ్యత ఫుడ్ ఇన్ స్పెక్టర్ పై ఉన్నందున ప్రతిరోజు చెక్ చేస్తూ ఉండాలని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ ఇంజన్లు కళ్యాణ్ణ మండపం మొదలుకొని ముఖ్యమైన కూడళ్లలో అందుబాటులో ఉంచి పట్టణం మొత్తం పహారా కాస్తూ ఉండాలని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సరైన సమాచారం తెలిసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అధికారులందరూ తమకు అప్పగించిన బాధ్యతలను కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు మన బంధువుల మాదిరిగా భావించి వారికి ఎటువంటి లోటుపాట్లు జరగకుండా శ్రద్ధ తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ఠ, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, దేవస్థానం ఈవో దామోదర్ రావు, సర్పంచ్ పునేం కృష్ణ దొర, వివిధ శాఖల అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే పేదల ఇళ్ల కూల్చివేత

**రేవంత్ సర్కార్‌ది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం**

**విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**



**ఖమ్మం మార్చి 1, ప్రభాతవార్త:**

రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వెలుగుమట్ల ప్రాంతంలో ఆశ్రయం కోల్పోయిన భూదాన బాధితులను ఆయన పరామర్శించారు. న్యాయస్థానం ఆదేశాలను ఖాతరు చేయకుండా తెల్లవారుజామున భారీ బలగాలతో చిన్నారులు, వృద్ధులు అని చూడకుండా పేదలను వీధిన పడేయడం దారుణమని మండిపడ్డారు. బాధితులందరికీ అక్కడే నివాస స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు తమ గోడును రామచంద్రరావు ముందు వెళ్లబోసుకున్నారు. గత వారం రోజుల నుంచి ఖమ్మంలో భూదాన యజ్ఞ సంస్థ నిర్వాసితుల ఆక్రందన యావత్తు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల ప్రాంతంలోని భూ కొలత సంఖ్య నూట నలభై ఏడు, నూట నలభై ఎనిమిది, నూట నలభై తొమ్మిది భూముల్లో గత పదిహేను సంవత్సరాలుగా దాదాపు ఆరు వందల పేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. పద్దెనిమిది వందల మందికి పైగా నిరుపేదలు కూలి పనులు చేసుకుంటూ పైసా పైసా కూడబెట్టుకుని వంద గజాల చొప్పున స్థలాన్ని ఏర్పాటు చేసుకుని చిన్నపాటి గుడిసెలు నిర్మించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస కనికరం లేకుండా ఆ ఇళ్లను నేలమట్టం చేసిందని రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానం యథాతథ స్థితి కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయలేదని ఆరోపించారు. ఆ పత్రాలు అసలైనవి కావని కుంటి సాకులు చెబుతూ పేదల ఇళ్లపై భారీ యంత్రాలను ప్రయోగించారని మండిపడ్డారు. అనం తరం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవనంలో తలదాచుకున్న బాధిత కుటుంబాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరామర్శించారు. ఈ కష్టకాలంలో వారికి భారతీయ జనతా పార్టీ పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పక్కనే జాతీయ రహదారి రావడం వల్ల భూమి విలువ పెరిగిందని, అధికార వర్గాలకు అత్యంత సన్నిహితులైన స్థిరాస్తి వ్యాపారులకు ఆ భూములను కట్టబెట్టేందుకే దాడులు చేశారని విమర్శించారు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో నాలుగు వేల మంది భద్రతా బలగాలతో దౌర్జన్యంగా నిరుపేదల గూడు చెదరగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీలు, వృద్ధులు, పసిపిల్లలు, రోగులు అని కూడా చూడకుండా, ఉజ్వల భవిష్యత్తు కోసం పుస్తకాలు చదువుకుంటున్న విద్యార్థులను సైతం అమానుషంగా లాగి బయటపడేశారని ధ్వజమెత్తారు. ఇది ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం ఏమాత్రం కాదని, పూర్తిగా ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అణగారిన వర్గాల పక్షాన నిలబడుతుందని ఉద్ఘాటించారు. బాధితులకు అదే స్థలంలో వంద గజాల చొప్పున స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే తన సొంత ఖర్చులతో వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. భవిష్యత్తులో స్థానిక ప్రజలతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, జిల్లా ఇంచార్జ్ బద్ద మహిపాల్ రెడ్డి, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఉప్పర్ల శారద, గల్లా సత్యనారాయణ , శీలం పాపారావు, దొంగల సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వీరవల్లి రాజేష్, బండారు నరేష్, నున్న రవికుమార్, విజయరాజు, దొడ్డ అరుణ, రజినీ రెడ్డి, కుమిలి శ్రీనివాస్, రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, ఏలూరి నాగేశ్వరరావు, నీరుకొండ ఉషారాణి, పమ్మీ అనిత కందుల శ్రీకృష్ణ, మందా సరస్వతి, శ్రీ రామనేని మనీ , నకిరేకంటి వీరభద్రం, పాల్గొన్నారు.

---

# నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి

(మొదటి పేజీ తరువాయి..)

నుండి గౌరవ వందనం స్వీకరించారు. మల్టీ జోన్ ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతంపలికారు. పోలీస్ హెడ్ క్వాటర్స్ లో నిర్మించిన పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అదేవిదంగా అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గృహ భవనాలను మల్టీ జోన్ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి తో కలసి డిజిపి ప్రారంభించారు.పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పోలీస్ ఫ్యామిలీ గృహ భవనాలను పరిశీలించారు. టెన్నిస్, పికిల్ బాల్, షటిల్ కోర్ట్, నిర్మిస్తున్న ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ద్వారా పోలీస్ సిబ్బంది, పోలీస్ పిల్లలను ఉత్తమ క్రీడాకారులను చేయడం లక్ష్యంగా నిర్మితమైతుందని అన్నారు. అదేవిదంగా నిత్యం విధినిర్వహణలో ఉండే తెలంగాణ పోలీస్ సిబ్బంది కుటుంబాలకు మెరుగైన వసతి కల్పించడం ద్వారా పోలీస్ సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరచే ఉద్దేశంతో జిల్లా కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గృహ భవనాలను నిర్మించామని డిజిపి తెలిపారు. అనంతరం పోలీస్ శిక్షణ కేంద్రంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశంలో పాల్గొని జిల్లా వ్యాప్తంగా నేర గణాంకాలు, ముఖ్య కేసుల దర్యాప్తు పురోగతి, శాంతి భద్రతా చర్యలు, మహిళలు, శిశువుల భద్రత, సైబర్ నేరాల, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా పై చేపడుతున్న చర్యలు, పలు అంశాలపై విస్తృత సమీక్ష చేపట్టారు. ఈ సందర్బంగా డీజిపి మాట్లాడుతూ..తెలంగాణ పోలీసుశాఖకు దేశంలోనే మంచి పేరుందని, ఇతర రాష్ట్రాలతో పోల్చితే నేరాల నియంత్రణలోనూ.. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలోనూ ముందువరుసలో ఉన్నామని తెలిపారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల మరణాలు, మాదకద్రవ్యాలు…ఇప్పుడు తెలంగాణ సమాజం ముందున్న పెనుసవాళ్లని వీటి నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థలు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ), ఈగల్ దేశంలోనే అత్యున్నతంగా పనిచేస్తున్నాయని అన్నారు. డ్రగ్స్ ముఠాలు తెలంగాణ నుండి వెళ్లిపోయేలా చేయడంలో కీలకంగా వ్యవహరించిందన్నారు. ‘‘పదేళ్లుగా సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, ఇది సాధారణ సమస్య కాదని పేర్కొన్నారు. స్వీయ అవగాహనతోనే సైబర్ మోసాలకు కళ్లెం వేసేందుకు ఇంటి గుమ్మం వద్దకు ప్రచారాన్ని తీసుకెళ్లాలనే లక్ష్యంతో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ రూపొందించిన ఖిసైబర్ సింబాఖి కార్యక్రమం జిల్లాలో అమలు చేయడం ద్వారా సైబర్ నేరాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు.రోడ్డు ప్రమాదాలు తీవ్ర సమస్యగా మారుతోందని, రోడ్డు ప్రమాదాల విషయంలో దారుణమైన రికార్డులు నమోదు అవుతున్నాయని, ప్రతి సంవత్సరం వేలాది మంది యువత మరణిస్తున్నారని, ఇది తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని అన్నారు. ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తులు సురక్షితంగా ఇంటికి చేరాలని లక్ష్యంతో చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే రోడ్డు ప్రమాదాలపై సీరియస్ దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఖిప్రజాపాలనప్రగతి ప్రణాళికఖి కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని కూడ అన్ని శాఖల సమన్వయంతో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సంకల్పంతో మార్చి 25 నుండి 31 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రవాణాను ఏమాత్రం సహించబోమని, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై తనిఖీలు, నిఘా పెరగటంతో ముఠాలు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, కట్టడి చేసేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.బేసిక్ పోలీసింగ్, చట్టాలపై లోతైన అవగాహన కోసం దృష్టి పెట్టాలని, పోలీస్ స్టేషన్ రికార్డు నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు వేగంగా న్యాయం అందించేలా పోలీసు యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జిల్లా నేర ధోరణులు, పెండింగ్ కేసుల స్థితి, ముఖ్య విచారణల పురోగతి, నేర నియంత్రణకు అమలు చేస్తున్న ప్రత్యేక చర్యల వివరాలు డీజీపీకి వివరించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, కుమారస్వామి, విజయబాబు ఏసీపీ రమణమూర్తి, తిరుపతి రెడ్డి,సారంగపాణి, శ్రీనివాసులు, మహేష్, సర్వర్, సత్యనారాయణ, ఫణిందర్, సుశీల్ సింగ్, నర్సయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.